Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 19 పేజీలు 8 వెల : 5 శనివారం 05 జులై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

- ప్రతి పేదవాడికి నివాస స్థలం
- రెండేళ్లలో స్థలం..మూడేళ్లలో ఇల్లు
- జర్నలిస్టులకు స్థలాలపై మంత్రివర్గ కమిటీ
- టెక్నాలజీ ద్వారా రెవున్యూ శాఖలో మార్పులు
- రెవెన్యూ సమీక్షలో సీఎం చంద్రబాబు
- వివరాలు వెల్లడించిన
- మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి




# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

అమరావతి:వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రూ.10లక్షల వరకు విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. రూ. 10లక్షలు దాటిన భూములకు రూ.వెయ్యి చెల్లించి సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 2లోగా మంజూరు చేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. మెజార్టీ రెవెన్యూ సమస్యలను అక్టోబరు 2లోగా పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. హౌసింగ్ ఫర్ ఆల్‌లో భాగంగా ప్రతీ పేదవాడికి నివాస యోగ్యం అయిన ఇళ్లు ఉండాలని నిర్ణయించామని.. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో ఇంటి స్థలం.. మూడు సంవత్సరాల్లో ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెవెన్యూకు సంబంధించి పది అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఏడాది కాలంగా రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం సమీక్ష చేశారు. సమావేశం అనంతరం మంత్రి అనగాని మిగతా 2లో



2లో..

# జల్‌జీవన్ మిషన్‌కు అత్యంత ప్రాధాన్యం

- గత ప్రభుత్వం ఈ పథకాన్ని పట్టించుకోలేదు
- ప్రకాశం జిల్లాల్లో 1290 కోట్లతో ప్రాజెక్ట్
- మంచినీటి సమస్య తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ
- వైకాపా బెదిరింపులకు భయపడేది లేదు
- వారు మళ్లీ అధికారంలోకి రావడం కల్ల
- ప్రకాశం జిల్లా పర్యటనలో
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం.

## నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభించండి

### అధికారులకు మంత్రి లోకేశ్ ఆదేశం



అమరావతి: 'నైపుణ్యం' పోర్టల్‌ను సెప్టెంబర్‌లో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తాం. అని అన్నారు. నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో ఉండవల్లిలోని నివాసంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తాం. 90 రోజులపాటు- ఈ కార్యక్రమం చేపడతాం. ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆటోమేటిక్‌గా రెజ్యూమ్ సిద్ధమయ్యేలా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించాను. ఐటీ-వల ఢిల్లీ పర్యటన అనంతరం ఐటీ-ఐల అభివృద్ధికి హబ్ అండ్ స్పోక్ విధానంలో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం ద్వారా రూ.600 కోట్లు- కేటాయించామని లోకేశ్ పేర్కొన్నారు.

## పాశమైలారం సందర్శించిన సిఎస్ రామకృష్ణారావు బృందం

- సిగాచి ప్రమాద స్థలిని పరిశీలించిన హైలెవల్ కమిటీ
- ప్రమాద ఘటనలో మరొకరు ఆస్పత్రిలో మృతి



2లో..

## హిమాచల్‌లో వరదబీభత్సం



2లో..

భారీ వర్షాలకు 63మంది మృతి..
పలువురు గల్లంతు



రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు.. కానీ వారి ఆశ నెరవేరలేదు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో.. ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం. చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి.. ఇలా ఎవరొచ్చినా సరే. కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా.. పేదలు ఎప్పుడూ బర్రెలు, గొర్రెలు మేపుతూనే బతకాలా?కేసీఆర్, మోదీకి సవాల్ విసురుతున్నా. లెక్క కావాలంటే చెప్పండి..

2లో..

# రైతు సంక్షేమంపై చర్చిద్దాం రండి

- ఢిల్లీలో ఉండే మోడి...గల్లీలో ఉండే కెడీ అయినా చర్చకు సిద్ధం
- కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత తమదే
- ఎల్బీ స్టేడియం సామాజిక సదస్సులో సిఎం రేవంత్

రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి



2లో..

## తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడం

గతంలోనే పదవులను గడ్డిపోచల్లా వదిలేశాం

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు




2లో..

## ఆపరేషన్ సిందూర్... ముగ్గురితో యుద్ధం

- ఒక సరిహద్దు ఇద్దరు శత్రువులు
- పాక్‌కు మద్దతుగా చైనా, టర్కీల సాయం
- భారత్ బలగాల సమిష్టి విజయం ఇది
- డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్

# జల్‌జీవన్ మిషన్‌కు అత్యంత ప్రాధాన్యం

ఒంగోలు: గత జగన్ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. దీంతో గ్రామాలకు శుద్ధజలాలన్ని అందించే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులని పూర్తిగా నిర్లక్ష్యంగా గాలికి వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజంలను మాత్రమే నమ్ముకున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ. 1290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని... తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. కుత్తుకలు కోస్తాం అనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని అన్నారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి... తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజజీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. 'నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి



ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాల్లో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్‌మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురిచేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి మేము వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చామని అన్నారు. ప్రకాశం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.4 వేల కోట్లు కావాలి. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఆపేస్తున్నామని కేంద్రం మాకు చెప్పింది. నీళ్లు ఇవ్వడం అన్నది రాష్ట్రానికి సంబంధించింది. కేంద్ర మంత్రి పాటిల్‌ను కలిసి అన్ని విషయాలు వివరించా. నీటి ఎద్దడి ప్రాంతాలకు రూ. 84 వేల కోట్లు అవసరమవుతాయని చెప్పాం. ప్రస్తుతం జల్ జీవన్ మిషన్ మొదటి విడత రూ. 1,290 కోట్లతో శంకుస్థాపన చేసుకున్నాం. స్వాతంత్య్రం వచ్చాక తొలిసారిగా ప్రకాశం జిల్లాలో అతిపెద్ద తాగునీటి పథకమిదే. దాదాపు 10 లక్షలకు పైచిలుకు జనాభాకు తాగునీటిని అందించబోతున్నాం అని వివరించారు.

గత పాలకులు రూ.లక్షల కోట్లు అప్పులు పెడితే వాటన్నింటిని తట్టుకుని ఇవాళ ముందుకెళ్తున్నాం. వారి హయాంలో ఎలాంటి తాగునీటి పథకం చేపట్టలేదు. ఎన్నికల ముందు శిలాఫలకాలు వేసేందుకే పరిమితమయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జల్‌జీవన్ మిషన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నాం. సకాలంలో నిధులు వస్తే 18 నుంచి 20 నెలల్లో పూర్తి చేస్తాం. నేను ప్రత్యేకించి ఈ పథకాన్ని పర్యవేక్షిస్తా. లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం భూములు దోచుకోవాలనుకుంటే అంతే సంగతి. వైకాపా హయాంలో ఎక్కడ ఖాళీ భూములు కనిపించినా వాటిని దోచేశారు. ఆక్రమణకు గురైన ఆలయాల భూములను తిరిగి వెనక్కి తీసుకునే పక్రియ ప్రారంభించాం. వాటికి రక్షణ కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందని పవన్ కల్యాణ్ అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్...ముగ్గురితో యుద్ధం



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ సమయంలో ఒకేసారి మేడు దేశాలతో యుద్ధం చేయాల్సి వచ్చిందని భారత డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌కు చైనా, టర్కీలు మద్దతుగా నిలిచాయన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఏజ్ మిలటరీ టెక్నాలజీస్ అనే అంశంపై లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌ను చైనా ఎప్పటికప్పుడు సమాయత్తం చేసిందన్నారు. భారత్‌కు ఒక సరిహద్దు.. ఇద్దరు శత్రువులు ఉన్నారన్నారు. కానీ నిజానికి ముగ్గురు శత్రువులు అని ఆయన వివరించారు. అందులో పాకిస్థాన్ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందన్నారు. పాకిస్థాన్ మిలటరీ వినియోగిస్తున్న హార్డ్‌వేర్‌లో 81 శాతం చైనాకు చెందినవేనని ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నడుమ భారత్‌పై పాక్ నిర్వహించిన దాడుల్లో చైనా తన ఆయుధాలను పరీక్షించుకుందని చెప్పారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ సైతం అదే తరహాలో సహాయం చేసిందన్నారు. ఈ యుద్ధంలో టర్కీ పైలట్లు నేరుగా పాల్గొన్నారని వివరించారు. పాక్, చైనాను ఎదుర్కొవడానికి బలమైన వాయు రక్షణ వ్యవస్థ ఉండాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాద స్థావరాలను గుర్తించి.. వాటిని ధ్వంసం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారత సైనిక బలగాలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్ వల్ల కొన్ని పాఠాలను సైతం నేర్చుకున్నామని చెప్పారు. మానవ మేథస్సుతోపాటు సాంకేతిక ద్వారా లెక్కలేనంత సమాచారాన్ని సేకరించి.. ఈ దాడులు నిర్వహించామని లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ వివరించారు. గతంలో మాత్రం ఇలా సమాచారాన్ని సేకరించడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న మాట మాత్రం వాస్తవమన్నారు. అయితే పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 21 లక్ష్యాలను గుర్తించి.. వాటిలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. అందుకు చివరి రోజు.. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. త్రివిధ దళాలు ఐక్యత కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. ఎప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గంలో పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ లష్కరే తోయిబాకు చెందిన ది రెసిస్టెన్స్ ఫ్రెంట్ ప్రకటించింది. దీంతో ఈ ఘటనకు కర్త, కర్మ, క్రియా అంతా పాకిస్థాన్ అని భారత్ నమ్మింది. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అదే సమయంలో పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఇక పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఆ క్రమంలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసి.. 100 మందికి పైగా ఉగ్రవాదులను హతమార్చిన సంగతి తెలిసిందే.

## పాశమైలారం సందర్శించిన సిఎస్ రామకృష్ణారావు బృందం

సంగారెడ్డి: పాశమైలారంలోని సిగాచి ప్రమాద ఘటనా స్థలిని సీఎస్ రామకృష్ణ రావు నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ పరిశీలించింది. ప్రమాద స్థలిని హైలెవల్ కమిటీ సభ్యులు పరిశీలించారు. కమిటీకి చైర్మన్‌గా సీఎస్ రామకృష్ణ రావు, సభ్యులుగా రెవెన్యూ, ఇండస్ట్రీ చీఫ్ సెక్రటరీలతో పాటు కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైర్ డీజీ, ఆరోగ్యశాఖ కార్యదర్శి ఉన్నారు. ఘటనా స్థలిని పరిశీలించిన తర్వాత బాధిత కుటుంబాలతో కమిటీ మాట్లాడింది. సిగాచి యాజమాన్యంతో కూడా మాట్లాడి వివరాలను సేకరించనుంది. ఇక ప్రమాద స్థలిని గురువారం నిపుణుల కమిటీ పరిశీలించిన విషయం తెలిసిందే. సుమారు మూడు నాలుగు గంటల పాటు నిపుణుల కమిటీ విచారించింది. టెక్నికల్ అంశాలపై నిపుణుల కమిటీ నెలరోజుల్లో ప్రభుత్వానికి (÷ు్గ÷జీనిణజీనిజీ ఉనీలబి) నివేదిక ఇవ్వనుంది. మరోవైపు ఈ ప్రమాద ఘటనలో మరొకరు మృతి చెందారు. దీంతో సిగాచి ఘటనలో మృతుల సంఖ్య 39కి చేరింది. సిగాచి పరిశ్రమలో తీవ్రంగా గాయపడి ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భీమ్ రావు అనే వ్యక్తి శుక్రవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భీరామ్ స్వస్థలం మహారాష్ట్ర. పోస్టుమార్టం అనంతరం భీమ్ రావు మృతదేహాన్ని స్వస్థలానికి పంపించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రమాద స్థలిలో ఐదవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటనపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదం నుంచి 61 మంది సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. ఈ దుర్ఘటనలో 38 మంది మృతి చెందారని.. అందులో ఇప్పటి వరకు 31 మృతదేహాలను గుర్తించామని వెల్లడించారు. ఇంకా 7 మృతదేహాలను గుర్తించాల్సి ఉందన్నారు. ఆస్పత్రి నుంచి ఇప్పటి వరకు 12 మంది డిశ్చార్జ్ అయ్యారని.. ప్రస్తుతం ఆస్పత్రులలో 23 మంది చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అలాగే ఇంకా 9 మంది ఆచూకీ లభించలేదని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రకటించారు. వీరి కోసం ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. సిగాచి పరిశ్రమ వద్ద బాధితుల ఆందోళన కొనసాగుతోంది. ఐదు రోజులు గడిచినప్పటికీ తమ వారి ఆచూకీ తెలియడం లేదంటూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారితో పాటు ఏపీ రాష్ట్రంలోని శ్రీకాకుళంకు చెందిన ఓ కుటుంబం కూడా నిరీక్షిస్తోంది.

## రైతు సంక్షేమంపై చర్చిద్దాం రండి



హైదరాబాద్: ఢిల్లీలో ఉండే మోడీ అయినా, గల్లీలోని కేడీ అయినా.. రైతు సంక్షేమం విషయంలో తేల్చుకునేందుకు రండి, సవాళ్లకు సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు గట్టి సవాల్ విసిరారు. కేవలం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసి, వ్యవసాయాన్ని దండుగ నుంచి పండుగగా మార్చిన ఘనత తమదంటూ రేవంత్ రెడ్డి గర్వంగా వెల్లడించారు. 24 గంటల ఉచిత కరెంట్, రుణమాఫీ సహా రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసినట్లు తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని అన్నారు. ఇది కాదని నిరూపించ గలరా అని సవాల్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

ఈ నేపథ్యంలో రైతుల శ్రేయస్సు కోసం చేసిన పనులపై బహిరంగ చర్చకు రావాలని బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు రేవంత్ సవాల్ చేశారు. రైతుల బాగు కోసం ఎవరు ఎంత చేశారో తేల్చుకునేందుకు రావాలని కోరారు. రైతుల కోసం 18 నెలల్లో రూ. 1.04లక్షల కోట్లు ఖర్చు చేశాం. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనని గత సీఎం చెప్పారు.. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచాం. రైతుభరోసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఎదురు చూశారు.. కానీ వారి ఆశ నెరవేరలేదు. రైతు రాజ్యం ఎవరు తెచ్చారో.. ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం. చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి.. ఇలా ఎవరొచ్చినా సరే. కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నా.. పేదలు ఎప్పుడూ బర్రెలు, గొర్రెలు మేపుతూనే బతకాలా?కేసీఆర్, మోదీకి సవాల్ విసురుతున్నా. లెక్క కావాలంటే చెప్పండి.. అందర్నీ తీసుకొచ్చి స్టేడియంలో నిలబెట్టి లెక్కవేయిస్తా. 60వేలకు ఒక్కరు తక్కువ వచ్చినా కాళ్లు మొక్కి తప్పుకొంటా' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు, పథకాలను అమలు చేస్తోందన్నారు. అనేక కష్టాలు ఎదురైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నిలబడి, సమస్యలను అధిగమించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించే దిశగా పనిచేస్తోందన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రైతులు ఈ ఏడాది 2 కోట్ల మెట్రిక్ టన్నుల రైస్‌ను ఉత్పత్తి చేసినట్లు సీఎం గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు సరైన ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కేవలం 9 రోజుల వ్యవధిలో రూ. 9 వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రైతులకు ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా, వ్యవసాయాన్ని ఒక పండుగగా మార్చిందని రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం, రైతు సంక్షేమం, ఆర్థిక పునరుద్ధరణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూడు రంగుల జెండా చేతబూని కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని.. మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయని చెప్పారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని.. దాని కంటే ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యతని చెప్పారు. 'కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని.. ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని కొందరు అన్నారు. కానీ.. పార్టీ నేతలంతా ఐకమత్యంతో పనిచేస్తూ ఆ అపోహలను పటాపంచలు చేశారు. జనగణనతో పాటు కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాటిచ్చారు. హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించాం. కష్టాలు, ఒడిదొడుకులు వచ్చాయి.. అన్నీ అధిగమించి ముందుకెళ్తున్నాం. ఈ కార్య క్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతోపాటు అనేక మంది కాంగ్రెస్ నేతలుపాల్గొన్నారు.

## తెలంగాణ ప్రయోజానాలపై రాజీపడం



హైదరాబాద్: నాడైనా నేడైనా తెలంగాణ ప్రయోజనాల ముందు పదవులు బీఆర్ఎస్‌కు తృణప్రాయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బనకచర్లతో ఏపీ అప్పనంగా నీళ్ళు దోచుకుపోతా అంటే చూస్తూ ఊరుకోం అని ఆయన హెచ్చరించారు. పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20 ఏళ్ల క్రితం ఇదే రోజున మంత్రి పదవులకు రాజీనామాలు చేశాం. కేసీఆర్ ఆదేశానుసారం.. ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ నీటి హక్కుల కోసం పదవులను గడ్డి పోచలుగా భావించి వదులుకున్నం. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకుంటామా? అని హరీశ్‌రావు నిలదీశారు. నాడైనా, నేడైనా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా బీఆర్ఎస్ పార్టీ సహించదు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగేదాకా కొట్లాడుతం. తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటం. కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటం. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే.. పొలిమేర దాకా తరిమికొడతాం.. ప్రాంతంవాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం అని హరీశ్‌రావు హెచ్చరించారు. జై తెలంగాణ.. జై కేసీఆర్.. అని హరీశ్‌రావు నినదించారు.

## ఖర్గే రాకతో గాంధీభవన్‌లో సందడి

హైదరాబాద్:గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పీఏసీ సమావేశం కొనసాగుతున్న వేళ కార్యకర్తల తాకిడి పెరిగింది. ఏఐసీసీ చీఫ్ కర్గే, కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ అగ్రనేతలు గాంధీ భవన్‌లో ఉండటంతో వారిని కలిసేందుకు కేడర్ క్యూ కట్టింది. ఈ క్రమంలో కేడర్ లోపలికి రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. అడ్డుకున్న వారిలో రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి వ్యక్తిగత సిబ్బంది కూడా ఉన్నారు. దీంతో ఆమె స్వయంగా పోలీసుల వద్దకు వచ్చి సిబ్బందిని లోపలికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో పోలీసుల తీరుపై రాజ్యసభ సభ్యురాలు అసంతృప్తి వ్యక్తం చేశారు. తమకంటే పోలీసుల హడావుడి ఎక్కువైందంటూ రేణుకా చౌదరి మండిపడ్డారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అసహనం వ్యక్తం చేశారు. తమను ఆపుతారా అంటూ పోలీసులపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు పీఏసీ సమావేశంలో పార్టీ నేతలకు ఖర్గే దిశానిర్దేశం చేశారు. సమావేశం మొదలైన వెంటనే పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాద ఘటనలో చనిపోయిన మృతులకు సంతాపం తెలుపుతూ పీఏసీ సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఆపై ఏజెండా ప్రకారం పీఏసీ సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి ఎంత మేరకు తీసుకెళ్లారనే దానిపై చర్చించారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీలోకి చేరికలను ప్రోత్సహించాలని మల్లికార్జున ఖర్గే తెలిపారు. రాష్ట్రంలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ వంటి కార్యక్రమాలు ఎలా కొనసాగుతున్నాయనే దానిపై రిపోర్టును పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమావేశంలో చదివి వినిపించారు. గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయాలు, అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ జరిగింది. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అంశంపై కూడా పీఏసీలో చర్చ జరిగింది.

## హిమాచల్‌లో వరదబీభత్సం



సిమ్లా: హిమాచల్‌ప్రదేశ్‌పై జలఖడ్గం విరుచుకుపడింది. గత కొద్ది రోజులుగా ప్రకృతి ప్రకోపం చల్లారడం లేదు. ఓ వైపు కుండపోత వర్షాలు.. ఇంకోవైపు కొండచరియలు విరిగిపడడంతో భారీగా ప్రాణ, ఆస్తి జరిగింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు భయాందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక డజన్ల కొద్దీ గల్లంతయ్యారు. వారి వివరాలు తెలియడం లేదు. గత కొద్ది రోజులుగా హిమాచల్‌ప్రదేశ్‌లో నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు కారణంగా మేఘాలు రాష్ట్రాన్ని కమ్ముకున్నాయి. అంతేకాకుండా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఇంకోవైపు భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ఇప్పటి వరకు 63 మంది చనిపోగా.. పదుల కొద్దీ గల్లంతయ్యారు. మరోవైపు అధికారులు సహాయ చర్యలు చేపట్టారు. ఇక జూలై 7 వరకు అన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. రూ.400 కోట్ల విలువైన ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం తెలిపింది. మండి జిల్లాలో సహాయ, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం వెల్లడించింది. రుతుపవనాలు జూన్ 20న హిమాచల్ ప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా విధ్వంసం సృష్టించాయి. తాజా సమాచారం ప్రకారం మండి జిల్లాలో 40 మంది మరణించగా, కాంగ్రాలో 13 మంది, చంబాలో ఆరుగురు, సిమ్లాలో ఐదుగురు మరణించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇక వందలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. 14 వంతెనలు కొట్టుకుపోయాయి. 300 పశువులు చనిపోయాయి. ఇక విద్యుత్ సబ్‌స్టేషన్లు దెబ్బతిన

## వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్



మీడియాతో మాట్లాడుతూ.. పది లక్షల రూపాయలు వరకూ భూమి విలువ ఉంటే సక్సెన్ సర్టిఫికెట్ కోసం గ్రామ సచివాలయంలోనే 100 రూపాయలు ఫీజు చెల్లించి పొందవచ్చున్నారు. 10 లక్షలపైన విలువ ఉంటే వెయ్యి రూపాయలు ఫీజుగా నిర్ణయించినట్లు తెలిపారు. టెక్నాలజీ ద్వారా రెవెన్యూశాఖలో సమూల మార్పులకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రీ సర్వే చేయకుండానే ఫోటోల పిచ్చితో ఇష్టానుసారం చేశారని ఫైర్ అయ్యారు. 200-250 ఎకరాలకు మించకుండా బ్లాక్ సిస్టం పెట్టి చేశారన్నారు. రీసర్వేపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామన్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పాస్ బుక్ క్యూ ఆర్ కోడ్ అనేది భూమి జీపీఎస్ కూడా చూపుతుందని పేర్కొన్నారు. ఆగష్టు 15న పండగ వాతావరణంలో అందరికీ పాస్ పుస్తకాలు అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ప్రైవేటు భూములకు వేర్వేరు రంగులతో మ్యాప్‌లు సిద్ధం చేస్తున్నారని.. అధికారులు ప్రోటోకాల్‌పై ఉండిపోవడంతో అన్ని ఇబ్బందులు వస్తున్నాయన్నారు. మంత్రులు ఎవరు వెళ్లినా ప్రోటోకాల్ రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో ఆయా డిపార్టుమెంట్ అధికారులే చూస్తారన్నారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. శ్మశానాలకు స్థలాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. జర్నలిస్టు హౌసింగ్‌కు పేదల హౌసింగ్‌కు ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని.. మంత్రి వర్గ ఉపసంఘంలో రెవెన్యూ, మున్సిపల్, గృహ నిర్మాణ శాఖామంత్రులు ఉంటారని మంత్రి అనగాని తెలిపారు. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో పది అంశాలు పరిగణలోకి తీసుకొని జీవోఎం అనేక మీటింగ్‌లు తీసుకున్నామని.. అక్టోబర్ 2 నాటికి ఈ అంశంపై కచ్చితమైన నిర్ణయం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాలుగు లక్షల 63 వేల గ్రీవెన్స్‌లు వస్తే దానిలో 3 లక్షల 90 వేలకు పైగా పరిష్కరించామన్నారు. అభ్యంతరం లేని భూములు విషయంలో జీవో 30 ద్వారా చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రెవెన్యూ సదస్సులో తీసుకున్న అర్జీలకు చాలా వరకూ పరిష్కరించామని వెల్లడించారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా మేధావుల పోరం కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన అగ్రహారం నాగిరెడ్డి గారికి ఘనంగా సన్మానం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



గోనెగండ్ల జులై 4 శుక్రవారం మండలం బి.అగ్రహారం గ్రామానికి చెందిన శ్రీ నాగిరెడ్డి గారికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా మేధావుల పోరం కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, స్నేహితులు, అగ్రహారం వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా సన్మానించారు. అగ్రహారం నాగిరెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివనీలకంఠ గారి, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి సహకారంతో ఈ నియామకం జరిగిందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో కడివెళ్ల నటరాజ రెడ్డి,వగురుర్ లక్ష్మీకాంత్ రెడ్డి, అగ్రహారం వీరారెడ్డి, గంజిహళ్లి మహేశ్వర్ రెడ్డి,బైలుప్పుల శివ భూషణ్ రెడ్డి, బజార్ రెడ్డి,ముగితి విరుపాక్షి రెడ్డి,ఎంకే శివప్రసాద్, మహబూబ్ బాషా, పామయ్య, నరసింహులు,రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు యు. ప్రభాకర్ రెడ్డి, జి. నారాయణ, ఆర్. శ్రీను, మహిళా నాయకురాలు లతా రెడ్డి, సావిత్రి, జ్యోతి, సుఫల, మేఘన, స్వాతి, ఈశ్వరమ్మ, అగ్రహారం నాయకులు గిరీష్ రెడ్డి,జయపాల్ రెడ్డి,పెద్ద రామిరెడ్డి, హనుమంత్ రెడ్డి, చిన్న హనుమంతు రెడ్డి,తిమ్మన్న ,లక్ష్మీనారాయణ , రామాంజనేయులు ,డీలర్ వెంకన్న,వెంకటరాముడు,భూషణం,బనూరు వెంకన్న, రాముడు ,హరినాథరెడ్డి ,నాగేషు, సునీల్,మురళి,సుధాకర్, శంకర్, రమేష్,మోహన్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పోలీస్ క్రీడల్లో టీటీడీ సెక్యూరిటీ,విజిలెన్స్ అధికారుల అద్భుత విజయం

**దేశానికి బంగారు, కాంస్య పతకాలు టీటీడీకి గర్వకారణం విజేతలను అభినందించిన టీటీడీ చైర్మన్, ఈవో**

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 04.**




అమెరికాలోని బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన ప్రపంచ పోలీస్ మరియు ఫైర్ గేమ్స్ - 2025 పోటీల్లో టీటీడీ సెక్యూరిటవిజిలెన్స్ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు అరుదైన క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ అద్భుత విజయాలు సాధించి జాతీయ మువ్వెన్నల పతాకాన్ని రెపరెపలాడించారు.45 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో టీటీడీ విజీవో శ్రీ ఎ.సురేంద్ర స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, 55 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో వీజీవో శ్రీ ఎన్టీవీ రామ్ కుమార్ కాంస్య పతకాన్ని సాధించారు.ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు, టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు విజేతలను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల పోలీస్, ఫైర్ విభాగాల నుంచి 9,000 మంది అథ్లెట్లు పాల్గొన్న ఈ ద్వైవార్షిక పోటీల్లో టీటీడీ అధికారుల విజయాలు దేశానికే గర్వకారణమని, టీటీడీకి ఇది ఒక గొప్ప గౌరవంగా నిలిచిందని కొనియాడారు.అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ వీ.వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలు కూడా విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జాతీయ స్థాయి విజయం టీటీడీ సెక్యూరిటీ, విజిలెన్స్ విభాగం లోని అధికారుల నైపుణ్యాన్ని, నిబద్ధతను చాటిందని, ప్రపంచవ్యాప్తంగా టీటీడీ ప్రతిష్టను మరింత పెంచేలా ఈ విజయం తోడ్పడిందని పేర్కొన్నారు.

# మద్యం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం వ్యాపారాన్ని అరికట్టండి**

**ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మినూరు జులై 4 శుక్రవారం పట్టణంలో విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం వ్యాపారాన్ని అరికట్టాలని, మద్యం పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం(పి.వై.ఎల్) డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఎక్సైజ్ సిఐ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.వై.ఎల్ డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ పరిధిలో ఉన్న మద్యం దుకాణాల యాజమాన్యాలు సమయపాలన పాటించడం లేదని అన్నారు. డబ్బే ధ్యేయంగా వ్యాపారం కొనసాగిస్తూ, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. అనధికారకంగా బెల్ట్ షాపుల రూపంలో పట్టణంలో చాలామంది దుకాణాలలో ఉదయం 5 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు మద్యాన్ని అమ్ముతున్నారని తెలియజేశారు. మరికొన్నిచోట్ల మద్యం షాపుల వారే పక్కనే ఉన్న చిరువ్యాపారస్తుల ద్వారా మద్యం బాటిళ్లను అధిక ధరలకు ప్రజలకు అమ్ముతున్నారని అన్నారు.మద్యం గొలుసు వ్యాపారం జరుపుతున్న వారిపై నేటి వరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. అంతేకాకుండా కర్ణాటక మద్యం బాటిళ్లను విచ్చలవిడిగా టెట్రా ప్యాక్ లు రూపంలో అమ్ముతున్నారని తెలిపారు. ప్రధానంగా సోగుణూరు రోడ్డు నందు మద్యం వ్యాపారస్తుల ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్నట్లు తెలిపారు. అలాగే పెద్ద బావి దగ్గర ఉన్న వైన్ షాప్ ద్వారా కూడా అప్పుడప్పుడు అల్లర్లు జరగడం వలన కాలనీ మహిళలు ,చిన్నారులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కావున అధికారులు తక్షణమే స్పందించి బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిపై, మద్యం రూపంలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న చోట్ల వైన్ షాపులను తొలగించాలని మరో చోటుకు మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ నాయకులు రాజు,మధు, బుజ్జన్న,వీరంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లదొరల పాలిట సింహ స్వప్నం అల్లూరి - ప్రొ. జి. బాలసుబ్రమణ్యం

**తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూలై 04.**





మన్యంలో తెల్లదొరల పాలిట సింహస్వప్నం శ్రీ అల్లూరి సీతారామ రాజు అని అనంతపురం ఎస్.కె.యూనివర్శిటీ తెలుగు విభాగం ఆచార్యులు ప్రొ. జి. బాలసుబ్రమణ్యం తెలిపారు. టిటిడి ఆధ్వర్యంలో తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో శ్రీ అల్లూరి సీతారామ రాజు 128వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన్యం ప్రాంతాలలో తెల్ల దొరల దోపిడిపై అల్లూరి సీతారామ రాజు పోరాటం చేసి యోధుడు అయ్యారని మాట్లాడారు. బడుగు ప్రజల కోసం అల్లూరి తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని, అల్లూరి కుటుంబ సభ్యులు సైతం నేటికి సామాన్య జీవితాన్ని గడపుతున్నారని ఆయన గుర్తు చేశారు. అల్లూరి సీతారామ రాజు త్యాగాలను చెప్పుకుని లబ్ది పొందాలనే ఆలోచన అల్లూరి కుటుంబ సభ్యులకు లేదని, కష్టాన్ని నమ్ముకుని బ్రతకాలని, నిరాడంబరంగా జీవితాన్ని గడపడం వారి గొప్పతనానికి నిదర్శనం అన్నారు. అల్లూరి సీతారామరాజులోని ధాదృత్వం, క్షమాగుణం, దేశభక్తి, ఆధ్యాత్మికత, పోరాడేతత్వంను నవతరం ఆకలింపుచేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా టిటిడి ఎస్టేట్ ఆఫీసర్ శ్రీమతి జి. సువర్ణ మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారా మన్యం ప్రజల హక్కులకు రక్షణగా ఉంటూ చివరి నిమిషం వరకు పోరాడారని చెప్పారు. అల్లూరి సీతారామ రాజు
ఆ రోజుల్లో తప్పని పరిస్థితుల్లో తిరుగుబాటు ధోరణితో హక్కుల కోసం పోరాటం చేశారని, నేటి యువత ఆయనలోని ధైర్యాన్ని మననం చేసుకుని జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కోవాలని సూచించారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు ధీరత్వంపై పలువురు వక్తలు ప్రసంగించారు.అంతకుముందు టిటిడి వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి అంజలి ఘటించారు. అన్నమయ్య విగ్రహానికి ప్రత్యేక పూజలు హారతులు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమానికి ఎస్పీడబ్ల్యూ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు శ్రీమతి కృష్ణవేణి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో (వెల్ఫేర్) శ్రీ ఏ. ఆనందరాజు, పలువురు టిటిడి ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మా గిరిజన జాతి ముద్దుబిడ్డ గిరిజన ప్రజల ఆరాధ్య దైవం

**తెలుగు వాడు మొనగాడు స్వతంత్ర సమరయోధుడు బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడు**

**మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం తరపున ఘన నివాళులు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి జులై 4 శుక్రవారం**



ఆ మహనీయుల గురించిబ్రిటిష్ వారు గిరిజనులను అనేకమైన ఇబ్బందులకు గురిచేసి ధన మన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గిరిజనులను చిత్రహింసలకు గురిచేస్తూ వారి పంటకు సరైన గిట్టుబాటు ధర లేక వారికి రోజువారి పనికి కూడా తగ్గ వేతనం ఇవ్వక ఇంకా ఎన్నో ఎన్నో ఇబ్బందులకు గిరిజనులను గురి చేశారు బ్రిటిష్ వారు చెసే ఈ అఘాయిత్యాలు చూడలేక అల్లూరి సీతారామరాజు గారు గిరిజనులను ఏకం చేసి తెలుగువీర లేవరా దీక్ష బూని సాగర అంటూ గెరిల్లా యుద్ధ పద్ధతుల్లో తక్కువ సైన్యం తక్కువ ఆయుదాలతోనే బ్రిటిష్ వారిని ముచ్చమటలు పట్టించాడు బ్రిటిష్ వారి పోలీస్ స్టేషన్ల పైన దాడులు చేసి వారి స్టేషన్లోని ఆయుధాలను తీసుకెళ్లి ఎన్ని తీసుకెళ్లాము వాటి వివరాలు కూడా రాసి అల్లూరి సీతారామరాజు అని ముద్ర కూడా వేసేవారంట కొన్ని కొన్ని సమయాల్లో ఫలానా సమయంలో వచ్చి పలానా స్టేషన్ పై దాడి చేస్తామని చెప్పి కూడా దాడులు చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి బ్రిటిష్ వారు ఎలాగైనా ఆయన ఆగడాలు కట్టించాలని ఆయనపై పదివేల రూపాయలు నజరానా ప్రకటించారంట అల్లూరి సీతారామరాజును పట్టించిన వారికి బహుమతి ఇస్తామని చెప్పారంట చెరువు గట్టున స్నానం చేసే సమయంలో ఆయన ఆచూకీని బ్రిటిష్ సైన్యానికి అల్లూరి సీతారామరాజు గారి దగ్గర ఉన్నవారే బ్రిటిష్ వారికి చెప్పడం జరిగింది బ్రిటిష్ సైన్యం అల్లురిని బందించి చెట్టు కట్టేసి తుపాకులతో కాల్చి చంపడం మంచానికి కట్టి రక్తం కారుతున్న ఆ దేహాన్ని ఊరు ఊరు తిప్పి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు అంతటి తెగువ బలం బలగం ఉన్న యువకుడు ఉత్సాహవంతుడు అల్లూరి సీతారామరాజు గారు కేవలం అతి చిన్న వయసులోనే స్వతంత్ర సమరంలో తన ప్రాణాలను విడిచి అసువులు భాషలు అల్లూరి సీతారామరాజు గారు చూపిన మార్గం స్వతంత్రం కోసం ఆయన చేసిన పోరాటం గిరిజన ప్రజలే కాదు యావత్ భారత దేశమే ఆయనను స్మరించుకోవాలి ఆయన గురించి తెలుసుకోవాలి ఆయన మన భారత దేశ యువతకు ఆదర్శం భారత దేశంలో ఎవరి మరణం మిస్టరీ అని అంటే నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అంటారు కానీ అల్లూరి సీతారామరాజు గారు మరణం కూడా మిస్టరీగానే మిగిలిపోయింది ఆయన ఒకేసారి ఒకే సమయంలో రెండు పోలీస్ స్టేషన్లపై దాడి చేసి ఆయుధాలు తీసుకెళ్లడం జరిగింది రెండు చోట్ల ఆయనను ప్రజలు స్వయంగా కళ్లారా చూశారు అల్లూరి సీతారామరాజు గారు దైవాంశ సంభూతులు యోగా ధ్యానం చిత్రకళ గుర్రపు స్వారి అనేకమైన విద్యలలో ఆయన ప్రావీణుడు సినిమా కథల ప్రకారం చూస్తే అదే పోలీస్ స్టేషన్లో పై దాడిలో ఒకరు అల్లూరి సీతారామరాజు గారు కాగా ఇంకొకరు ఆయన సమూహంలోని మరి ఒకరిని మరో ఉద్దేశం పంపించడం చూస్తాం కానీ నిజజీవితంలో రెండు పోలీస్టేషన్లో అల్లూరి సీతారామరాజు గారి స్వయంగా వెళ్లడం అక్కడి ప్రజలు చేశారు
దైవం మనిషి రూపేనా అంటే ఇదేనేమో అందుకే నేటికీ ఆయన మరణం మిస్టరీగానే ఉంది
ఆయన కథతో ఎన్నో సినిమాలు తీయడం జరిగింది ఎక్కువ శాతం స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు నటించడం జరిగింది అల్లూరి సీతారామరాజు ఇలాగే ఉండేవారని మొము ఆనంద పడిపోయే వాళ్ళం
ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్ర హెూగాపూర్లో నిర్మించబోయే అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ అల్లూరి సీతారామరాజు గారి పేరు పెట్టడం మా గిరిజనులకు ఎంతో గర్వకారణం ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కుటమి ప్రభుత్వానికి మా గిరిజన ప్రజాల తరపున ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాము

# శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేయాలి

**ప్రజలకు అత్యవసరమైన గుండెపోటు, పెరాలసిస్,పాముకాటు,కుక్కకాటు లకు మందులను నిల్వ ఉంచాలి**

**బేతంచర్ల. ఉత్తేజిత ప్రతినిధి**



.పట్టణంలోని శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేయాలని డి.సి.హెచ్.ఓ జిల్లా వైద్యాధికారిని డాక్టర్ లలిత,వైద్యులు సాగరిక,వెంకటేశ్వర్లు,వారికి స్థానిక వైద్యశాల నందు సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ వినతి పత్రాన్ని అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ మండల ప్రజలకు అత్యవసరమైన గుండెపోటు,పెరాలసిస్,మందులను శేషారెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో నిల్వ ఉంచాలని అదేవిధంగా వర్షాకాలంలో పొలాల్లోపనిచేసుకునే రైతులు, వ్యవసాయ కూలీలు ప్రమాదవశాత్తు పాముకాటుకు గురయ్యే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్తగా ఏఒక్కరి ప్రాణం పోకుండా అవసరమైన మందులను నిల్వచేసి, కుక్కకాటుకు సరిపడ టీకాలను అందుబాటులో ఉంచాలని,పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు రవాణా ఖర్చులతో అత్యంత భారమైన పోస్టుమార్టం ను బేతంచర్ల ప్రభుత్వ వైద్యశాలలోనే నిర్వహించాలని,ప్రజల సౌకర్యార్థం ఎక్స్‌రే తో పాటుగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని బేతంచర్ల ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేయాలని కోరారు.

# అంగన్వాడీ జనరల్ సెక్రటరీ ఎన్నికైన

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ జిల్లా అంగన్వాడీ జనరల్ సెక్రటరీ ఎన్నికైన జి.సావిత్రమ్మకు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా మహిళా విభాగ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నల్లబోతుల సావిత్రమ్మ గారికి ఘనంగా సన్మానం చేసిన వైయస్ఆర్ సి పి శ్రేణులు**



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జులై 4 శుక్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ జిల్లా అంగన్వాడీ జనరల్ సెక్రటరీ జి.సావిత్రమ్మకు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా మహిళా విభాగ ప్రధాన కార్యదర్శిగా నల్లబోతుల సావిత్రమ్మ ఎన్నికైన సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా నాయకురాలు లతా రెడ్డి, జ్యోతి,సుఫల,మేఘన,స్వాతి,ఈశ్వరమ్మ నాయకులు కార్యకర్తలు తదితరులు ఘనంగా సన్మానించారు .వారు మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివనీలకంఠ గారి, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారి సహకారంతో ఈ పదవులు దక్కాయని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 4 :**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నందికొట్కూరు నియోజకవర్గం లోని జూపాడుబంగ్లా మండలం తాటిపాడు గ్రామానికి చెందిన మొల్ల మన్సూర్ బాష కి 51,295 /- రూపాయలకు సంబంధించిన చెక్కును నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, గుండ్రెడ్డీ మోహన్ రెడ్డి,కృష్ణారెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవమ్మ,ప్రభాకర్ రెడ్డి, నాగిరెడ్డి,శ్రీనివాసులు గౌడ్,కురేష్, మన్సూర్ బాషా, తర్తురు రమణారెడ్డి, పీక్కిలి శ్రీనివాసులు, పరమేశ్వర్ రెడ్డి,మండల ముఖ్య నాయకులు, యూనిట్ ఇంచార్జ్ లు, కార్యకర్తలు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్: చంద్ర శేఖర్ యం

# ఘనంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతి మహోత్సవం

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**



**తిరుపతి , ఉత్తేజిత ప్రతినిధి,జూలై 04**

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిదాయక జీవితం, అందరికి ఆదర్శమని, వారి త్యాగాలను మరువకుండా తప్పక స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని మీటింగ్ హాలు నందు మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి మహోత్సవం సందర్భంగా శ్రీ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి డి ఆర్ ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో కలసి జిల్లా కలెక్టర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అల్లూరి సీతారామరాజు గారి జీవితం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు. 1897 జూలై 4న సూర్యనారాయణమ్మ, వెంకటరామరాజు దంపతులకు జన్మించారని, అల్లూరి సీతారామరాజుకు చిన్ననాటి నుంచే దైవభక్తి, దానగుణం, నాయకత్వ లక్షణాలతో విలక్షణమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నారన్నారు. నిత్యం ధ్యానం, పూజలతో జీవనశైలి కొనసాగించిన ఆయన, స్వాతంత్ర్య సమరయోధుడిగా అవతరించారని తెలిపారు. మన్యం ప్రాంతంలోని గిరిజనుల బాధలను దగ్గరగా గమనించి, తెల్లదొరల దమన రాజకీయానికి వ్యతిరేకంగా గళమెత్తిన అల్లూరి సీతారామ రాజు, ప్రజల్లో చైతన్యం నింపి, వారికి ధైర్యసాహసాలను కలిగించి పోరాట మార్గాలు నేర్పించారన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అన్నారు. ఇతను జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు అని తెలిపారు.

కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా పరిమిత వనరులతో బ్రిటీన్ సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొని వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఆయన త్యాగం భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఒక చిరస్మరణీయ ఘట్టంగా నిలిచిపోయిందని కలెక్టర్ అన్నారు. ధ్యానం, దైవభక్తి, ధైర్యసాహసాల సమ్మేళనమైన అల్లూరి జీవితచరిత్ర యువతకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని, ఆయన ఆశయాలు, చూపిన మార్గం నేటి తరాలందరికీ మార్గదర్శకంగా ఉండాలని కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివ శంకర్ నాయక్, సుధారాణి, రోజ్ మాండ్, జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లెగసి వ్యర్థాల డంపింగ్ కేంద్రాలను ఎంపీడీఓ తనిఖీ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జులై 4**



సి.బెళగల్ మండలంలోని కొత్తకోట, సింగవరం, పల్దొడ్డి, సంగాల గ్రామాలలోని లెగసి వ్యర్థాల డంపింగ్ కేంద్రాలను సి.బెళగల్ ఎంపీడీఓ రాణెమ్మ శుక్రవారం తనిఖీ చేశారు. కొత్తకోట గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ప్రజలకు చెత్త సేకరణ పై అవగాహన కల్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు మాస్కులను పంపిణీ చేశారు. తదనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం సచివాలయ ఉద్యోగస్తులతో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి అవసరాలు తీర్చాలని తెలిపారు. ఆయా గ్రామాలలోని అనంతరం లెగసి వ్యర్థాల డంపింగ్ కేంద్రాలను పరిశీలించి వాటిని పిఆర్ వన్ యాప్ లో నమోదు చేయాలని తెలిపారు.

**పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల తనిఖీ:**

సి.బెళగల్ మండలం కొత్తకోట గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలను, మరియు అంగన్వాడి కేంద్రాలను సి.బెళగల్ ఎంపీడీవో రాణెమ్మ తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల, అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. వంట ఏజెన్సీలతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల పఠన నైపుణ్యాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైపుల్ల బేగ్, తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనతో ప్రజల్లో సంతృప్తి. ఎమ్మెల్యే బీవి జగనేశ్వర్ రెడ్డి వెల్లడి

**జగన్ పాలనతో నష్టపోయిన ప్రజలు చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం అందించాం రైతులకు నాణ్యమైన యూరియా అందిస్తాం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి**



నందవరం( ఉత్తేజిత న్యూస్) కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలతో రాష్ట్ర ప్రజలందరూ సంతృప్తిగా ఉన్నారని, భావితరాల భవిష్యత్తు కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. కస్తూర్బా పాఠశాల నందు కేజీబీవీ జూనియర్ కళాశాల మౌలిక వసతులు కొరకు ప్రభుత్వము మంజూరు చేసిన 255.50 లక్షలతో నిర్మించబోతున్న భూమి పూజ నిర్మాణ పనులకు ఎమ్మిగనూరు శాసనసభ్యులు బి వి జయ నాగేశ్వరరెడ్డి శంకుస్థాపన చేశారు. శ్రీ శక్తి భవనము ,40 లక్షలతో , మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి భవనం 40 లక్షలతో ప్రారంభించాడు. %ఓ.జూ ష్ట్ర% హైస్కూల్ నందు స్కూల్ పిల్లలకి స్కూల్ డ్రెస్సులు ,బ్యాగులు షో, సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు ప్రారంభించాడు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు కరపత్రాలను అందించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ మాట్లాడుతూ సుపరిపాలన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు,పింఛన్ల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం నగదు అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. గత ఎమ్మెల్యే గాజుల ప్రాజెక్టు ఒక చుక్క నీరు తెచ్చిన పరిస్థితి లేదని,ఏడది కాలంలో నిండుకుండల నింపి పెట్టడం జరిగిందన్నారు. మరో నాలుగేళ్లలో మరిన్ని మంచి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు ముందుకు వస్తామని తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా మండలంలో

24 గంటలపాటు తాగునీరు అందించి కార్యక్రమాన్ని శ్రీకారం చూడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ,నిరుద్యోగ భృతి అందిస్తున్నామని తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని సొసైటీల

ద్వారా నాణ్యమైన యూరియా అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు యూరియా ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ పుల్లయ్య, జడ్పిటిసి వైస్ చైర్మన్ పుష్పావతి, మండల కన్వీనర్ ఖాసీంవల్లి ,మండలం %Pac% చైర్మన్ గోపాల్, నాగరాజు గౌడ్,ఎంపీడీఓ, ఎమ్మార్వో, అధికారులు ,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న :ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 4 :**




నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలం తాటిపాడు గ్రామం సచివాలయం నందు ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ ( ప్రజాపిర్యాదుల స్వీకరణ ) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి సంబందిత అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య . ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొనడం జరిగినది.

# మాండ్రా,ఎమ్మెల్యే వర్గం10వేలు ఆర్థిక సహాయం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 4:**



నందికొట్కూరు పట్టణంలోని పగిద్యాల రోడ్ బైరెడ్డి నగర్ లో నివాసం ఉన్న కృష్ణయ్య ఆచారి అనారోగ్యం కారణంగా గురువారం మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న టిడిపి ట్యాంక్ ఏరియా యువ నాయకుడు వెంకటేష్, వారి బృందం షేక్ అలీ భాష చింతకుంట్ల శివ మహేంద్ర మద్దిలేటి, ముర్తుజావలి, మా భాష, బిల్లా. లు కలిసి వెంకటేష్ చేతుల మీదుగా రూ 10వేలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. అనంతరం కృష్ణ కుటుంబాన్ని ఓదార్పు టిడిపి తరఫున మా వంతు సహకారాలు ఎల్లప్పుడు మీ కుటుంబానికి ఉంటాయని స్థానిక టిడిపి నాయకులు అన్నారు.

# భక్తిశ్రద్ధలతో కొండలయ్య, చందమామయ్య సరిగెత్తు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జులై 4**



మండల కేంద్రంలోని సి.బెళగల్ గ్రామపంచాయతీ నందు కొండలయ్య సరిగెత్తును, అలాగే గొల్లల దొడ్డి గ్రామం నందు చందమామయ్య సరిగెత్తును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం రాత్రి ప్రారంభమైన వేడుకలు శుక్రవారం ఉదయం వరకు నిర్వహించారు. భక్తులు కొండలయ్యను, చందమామయ్యను దర్శించుకుని ఫాతేహాలు సమర్పించుకున్నారు. తెల్లవారుజామున గ్రామంలో ప్రతిష్టించుకున్న కొత్త కొండలయ్య, పాత కొండలయ్య, కోసిక పీర్లదేవులను, చందమామయ్య పీర్లదేవులను, గొల్లల దొడ్డి,బెళగల్ గ్రామవీధుల్లో ఊరేగించారు. గొల్లల దొడ్డిలో చందమామయ్య స్వాములవారి దర్గాలో చదివింపులు చేశారు. అనంతరం సి.బెళగల్, గొల్లల దొడ్డి గ్రామాలలో సవారిని ఘనంగా నిర్వహించారు. అనంతరం పీర్లదేవులను మసీదులలో ఆసీనులుగా ఉంచారు. గొల్లల దొడ్డి గ్రామంలో చందమామయ్య మసీదు ఆవరణంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు, తలనీనాలు సమర్పించారు.

**ప్రారంభమైన చిన్న సరిగెత్తు:**

మండలంలో శుక్రవారం రాత్రి చిన్న సరిగెత్తి వేడుకలు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రం సి.బెళగల్ తో పాటు గొల్లల దొడ్డి, ఇనగండ్ల, బురాన్ దొడ్డి, బ్రాహ్మణ దొడ్డి తదితర గ్రామాలలో పీర్ల చావిడీలలో కొలువుదీరిన పీర్లదేవులకు భక్తులు ప్రత్యేక ఫతేహాలు సమర్పించారు. గొల్లల దొడ్డి , ఇనగండ్ల గ్రామాలలో చందమామయ్యను, సి బెళగల్ లోని చిన్న ఇమామ్ కాసిం పీర్లదేవులను భక్తులు భారీ సంఖ్యలో భక్తులు దర్శించుకుని, మొక్కులు చెల్లించారు.

# శ్రీకృష్ణ గోశాల సొసైటీ వృషభలు ఉచిత పంపిణి

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభినందించారు టిడిపి సుపరిపాలన తొలి అడుగు ఇంటింట ప్రచారం**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 4:**







దేశానికి అన్నం పెట్టే రైతులకు ఉచితంగా కోడెదూడలు ఇవ్వడం అభినందనీయమని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బిజినెముల గ్రామంలో శుక్రవారం శ్రీ కృష్ణ గోశాల సోసైటీ అధ్యక్షులు శ్రీనివాసులు 12 ఎద్దులు (కోడెలను) నిరుపేద రైతులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేతుల మీదుగా పంపిణి చేశారు.

ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రైతులకు వెన్నుదన్నుగా ఉండాలన్నారు. శ్రీ కృష్ణ గోశాల సోసైటీ వారు విలువైన కోడెదూడలు దానం చేయడం మంచి నిర్ణయం అన్నారు. గోశాలలో ఆవులకు పూజలు చేసి రైతులతో సమావేశమైయ్యారు. అనంతరం ఎంపీ బైరెడ్డి శబరి టిడిపి నాయకులతో కలిసి బిజినవేముల గ్రామంలో టిడిపి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఇంటింటి కి తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాలు టిడిపి సూపర్ పాలన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ కార్పొరేషన్ డైరెక్టర్ తలపూడి మహేష్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు పోతుల రఘురామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి డాక్టర్ కాకరచిన్న చిన్న వెంకటస్వామి, నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలవరపెడుతున్న ఉద్యోగరంగం !

ఐటి రంగం ఎంతగా ఊరిస్తుందో..అంతగా క్షోభ పెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఐటి ఉద్యోగులకు ఉన్నఫళంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఇటీవలల కాలంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల నుంచి తొలగించేస్తున్నారు. స్కిల్ లేకపోవడం కన్నా..ఖర్చులు తగ్గించుకునే ఉద్దేశ్యంతో తొలగిస్తున్నారు. పేరు ప్రతిష్టలు ఉన్న కంపెనీలే ఇలా చేస్తున్నాయి. జీతం ఎక్కువగా ఉన్న ఉద్యోగులనే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఉన్న ఉద్యోగం ఊడిపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిజంగానే ఖర్చు తగ్గించుకునే పద్దతిలో వారిని పిలిచి జీతంలో కోతలు విధించి, వారిని కొనసాగించవచ్చు. కానీ ఆలా జరగడం లేదు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్న తీరు తీవ్రంగా కలవరపెడుతోంది. ఉద్యోగం పోయినా బతకవచ్చున్న ధీమా లేకుండా పోతోంది. దానికి ఏదైనా రంగంలో రాణించే బహుముఖ ప్రావీణ్యం ఉండడం లేదు. పనిచేసుకునే పరిస్థితులు కూడా లేకపోవడం చూస్తున్నాం. నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా, ఉపాధి రంగంలో అయినా రాణిస్తారు. విద్యావిధానంలో మార్పుల తోనే ఇది సాధ్యం. కేవలం బట్టీ చదువుల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాలు లోపిస్తున్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా మార్కెట్ విస్తరించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా ఓ క్రమద్ధతిలో అభివృద్ధి చేసుకుంటూ పోవాలి. ఎంతసేపు పెన్షన్లు పంచడం, కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్లు కట్టించడం ఇదే అభివృద్ధి కాదు. ప్రజలు తమకాళ్లమీద తాము నిలబడగలిగేలా వాతావరణం సృష్టించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాల విధానాలు ఉండాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో క్వాంటమ్ గురించి సిఎం చంద్రబాబు మాట్లాడుతున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ స్కిల్ వర్సిటీ అంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ దావోస్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఉన్న వనరులతో ఏం చేయవచ్చున్నది ముందుగా తేల్చుకోవాలి. సహజవనరులు ఉన్నాయి. సముద్రతీరం ఉంది. ఇవన్నీ కూడా ఉపాధికి పెద్ద అభివృద్ధి కేంద్రాలు. ఇరు రాష్ట్రాల సిఎంలు పారిశ్రామక వేత్తలకు రెడ్ కార్పెట్ పరిచారు.

# ప్రైస్ బ్యాండ్ ఖరారు..



దిగ్గజ ఫైనాన్షియల్ సంస్థ ముత్తూట్ మైక్రో ఫిన్ కార్ప్ ఐపీఓ వచ్చే వారమే ప్రారంభం కానుంది. ఈ క్రమంలో షేర్ల ప్రైస్ బ్యాంక్ ఖరారు చేసింది కంపెనీ. ఒక్కో షేరు ధరల శ్రేణి రూ.277- 291 మధ్య నిర్ణయించింది. ఈ ఐపీఓ పూర్తి వివరాలు ఇప్పుడే తెలుసుకోండి.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థ ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ వచ్చే వారమే అందుబాటులోకి రానుంది. ఈ క్రమంలోనే ఐపీఓ షేర్ల ప్రైస్ బ్యాండ్ ఖరారు చేసింది ముత్తూట్ సంస్థ. రూ. 10 ఫేస్ వాల్యూ కలిగిన ఒక్కో ఈక్విటీ షేర్‌కి రూ. 277- 291 మధ్య ధరల శ్రేణి ఉండనుందని తెలిపింది. ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 18వ తేదీ సోమవారం రోజున ప్రారంభమై డిసెంబర్ 20వ తేదీ బుధవారంతో ముగుస్తుంది. ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ కోసం యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయింపు డిసెంబర్ 15న జరగనుంది.

ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ ఫ్లోర్ ధర ఈక్విటీ షేర్ల ఫేస్ వాల్యూ కంటే 27.70 రెట్లు అధికం. క్యాప్ ధర ఈక్విటీ షేర్ల ఫేస్ వాల్యూ కంటే 29.10 రెట్లు ఎక్కువ ఉంది. 2023 ఆర్థిక ఏడాదిలో డిల్యూటెడ్ ఈపీఎస్ ఆధారంగా ప్రైస్-టు-ఎర్నింగ్స్ రేషియో హయ్యర్ ఎండ్ 24.96 రెట్లు ఎక్కువగా ఉంది. ప్రైస్ బ్యాండ్ దిగువ ముగింపులో 23.76 రెట్లు ఎక్కువ. ముత్తూట్ మైక్రోఫన్ ఐపీఓ లాట్ లో మొత్తం 51 ఈక్విటీ షేర్లు ఉంటాయి. అంటే కనీసం 51 షేర్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

డిసెంబర్ 26న లిస్టింగ్? ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఐపీఓ పబ్లిక్ ఇష్యూలో 50 శాతం కంటే ఎక్కువ షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం కంటే తక్కువ కాకుండా, రిటైల్ ఇన్వెస్టర్ల కోసం 35 శాతం కంటే తక్కువ కాకుండా రిజర్వ్ చేసింది. ఉద్యోగి రిజర్వేషన్ పోర్షన్‌లో వేలం వేసిన అర్హులైన ఉద్యోగులకు ఒక్కో ఈక్విటీ షేర్‌కు రూ. 14 తగ్గింపు అందిస్తోంది. ఐపీఓ షేర్ల కేటాయింపు డిసెంబర్ 21వ తేదీ గురువారం ఉండనుంది. డిసెంబర్ 22న రీఫండ్ ప్రారంభమవుతుంది. రిఫండ్ తర్వాత అదే రోజున షేర్ హోల్డర్ల డీమ్యాట్ ఖాతాలో షేర్లు జమవుతాయి. ముత్తూట్ ఐపీఓ షేర్లు డిసెంబర్ 26న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్ట్ అయ్యే అవకాశం ఉంది.

ముత్తూట్ మైక్రోఫిన్ వివరాలు

ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఐపీఓ రూ. 760 కోట్లు సమీకరించనుంది. తాజా షేర్ల ఇష్యూ, ప్రమోటర్, ఇతరుల ద్వారా రూ. 10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ రూ. 200 కోట్ల వరకు ఉంటుంది. ప్రాస్పెక్టస్ రెడ్ హెర్రింగ్ ప్రకారం ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఐపీఓ పరిమాణం మొత్తంగా రూ. 960 కోట్లు. ఈ ఇష్యూ ద్వారా వచ్చే నికర ఆదాయాన్ని ఉపయోగించి భవిష్యత్ మూలధన అవసరాలను తీర్చడానికి కంపెనీ తన మూలధనాన్ని పెంచుకోవాలని భావిస్తోంది. ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం ధర బుధవారం ట్రేడింగ్ లో రూ. 130 గా ఉంది. ఐపీఓ షేరు ధర రూ. 130 ప్రీమియంతో లిస్ట్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీన్ని పరిగణనలోకి తీసుకుంటే ముత్తూట్ మైక్రోఫిన్ షేరు రూ. 421 వద్ద లిస్ట్ అయ్యే అవకాశముంది.

# మీ బ్యాంక్ ఖాతాకు నామినీ పేరు ఇచ్చారా?




మీకు బ్యాంకు ఖాతా ఉందా? అయితే వెంటనే మీరు నామినీ పేరు యాడ్ చేసుకోవడం మంచిది. బ్యాంకులు సైతం దీనిపై అవగాహన కల్పిస్తున్నాయి. అయితే బ్యాంక్ అకౌంట్‌కి నామినీ ఎందుకు అవసరం? నామినీ పేరు చేర్చకపోతే ఎలాంటి నష్టాలు ఉంటాయి? ఖాతాదారుడి వారసులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఎలాంటి ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలన్నా బ్యాంక్ అకౌంట్ అనేది కీలకం. వచ్చే ఆదాయం, చేసే ఖర్చులు.. అన్నిటికీ పొదుపు ఖాతా అవసరమే. ఉద్యోగుల జీతం, పెన్షనర్ల పింఛను, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అన్నీ పొదుపు ఖాతాకే చేరతాయి. ఈ రోజుల్లో ప్రతీ ఒక్కరికీ సేవింగ్స్ అకౌంట్ ఉండడం అవసరం. అలాగే అంతే ముఖ్యంగా నామినీని యాడ్ చేయడం అవసరమే అంటున్నారు ఆర్థిక నిపుణులు. మరి నామినీ ఎందుకు అవసరం? చేయకపోతే ఏమవుతుంది? ఎలాంటి నష్టాలు ఉంటాయి అనే విషయాలను తెలుసుకుందాం.

నామినీని ఎందుకు నియమిస్తారు? ఖాతాదారుడు అనుకోకుండా మరణిస్తే ఖాతాలోని డబ్బులను ఎవరికి అందజేయాలో తెలియజేయడమే నామినేషన్. బ్యాంక్ అకౌంట్ కు నామినీని జత చేసినట్లయితే ఎలాంటి కోర్టు ఆర్డర్, వారసత్వ ధ్రువీకరణ పత్రం (లీగర్ హెయిర్ సర్టిఫికేట్) లేదా అడ్మినిస్ట్రేషన్ లెటర్ వంటివి అవసరం లేకుండా ఖాతాలోని నిధులను ఖాతాదారుడు నామినీగా నియమించిన వ్యక్తికి బదిలీ చేస్తాయి. ఒక వేళ ఖాతాదురుడు నామినీ నియమించకుండానే మరణిస్తే చట్టబద్ధమైన వారసులు కోర్టు నుంచి వారసత్వ ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుంది. అప్పటి వరకు ఖాతాలోని డబ్బులను కుటుంబ సభ్యులు కూడా తీసుకోవడం సాధ్యం కాదు. వారసత్వ ధ్రువీకరణ పత్రానికి ఎంత ఖర్చు చేయాల్సి వస్తుంది? ఖాతాదారుడు నామినీ యాడ్ చేయని సందర్భంలో అకౌంట్‌లోని డబ్బులు తీసుకునేందుకు కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కోర్టు నుంచి లీగల్ హెయిర్ సర్టిఫికేట్ తెచ్చుకోవాలి. ఇందుకు చాలా ఖర్చు చేయాల్సి రావచ్చు. లీగల్ హెయిర్ సర్టిఫికేట్ పొందడం, అఫిడవిట్లు సమర్పించడం, దిన పత్రికల్లో నోటీసులు పబ్లిష్ చేయించడం వంటివి చేయాలి. వివాదస్పద కేసుల్లో ప్రొబేట్ పొందేందుకు రూ. 8 వేల నుంచి రూ. 12 వేల వరకు ఖర్చు చేయాల్సి రావచ్చు. కచ్చితంగా లీగల్ ధ్రువీకరణ పత్రం కావాల్సి వచ్చిన సందర్భంలో ఆ ఖర్చు రూ. 50 వేల వరకు చేరే అవకాశమూ ఉంటుంది. అలాగే ఆస్తులు విలువ పై 4 శాతం కోర్టు ఫీజులుగా చెల్లించాల్సి వస్తుంది.

నామినీగా ఎవరిని నియమించాలి? చాలా సందర్భాల్లో ఖాతాదారుని చట్టపరమైన వారసుడినే నామినీగా నియమిస్తారు. అయితే, ఇది అన్ని సందర్భాలలో ఒకేలా ఉండకపోవచ్చు. నామినీ, ఖాతాదారుని నిధులకు ట్రస్టీగా మాత్రమే వ్యవహరిస్తారు. చట్టబద్ధమైన వారసులు వాటిని చట్టబద్ధంగా క్లెయిమ్ చేసే వరకు ఆ నిధులకు అతను లేదా ఆమె సంరక్షకుడుగా ఉంటారు. అందుచేత చట్టబద్ధమైన వారసులనే నామినీగా నియమించాల్సి ఉంటుంది.

# ఏడాది తిరగకముందే రెట్టింపు లాభాలు..

భారత స్టాక్ మార్కెట్ సూచీలు ఇటీవలి కాలంలో రికార్డు గరిష్టాలకు చేరిన సంగతి తెలిసిందే. సెన్సెక్స్ 70 వేల మార్కును కూడా తాకింది. అయితే ఇప్పుడు మాత్రం వరుసగా రెండు సెషన్లలో ఒడుదొడుకులకు లోనయ్యాయి. అయినా కొన్ని స్టాక్స్ ఈ సమయంలోనూ మంచి రిటర్న్ ఇస్తుండటం విశేషం. స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? మార్కెట్లపై మంచి అవగాహన ఉన్నప్పుడు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని పెట్టుబడులు పెట్టడం ఉత్తమమైన మార్గం. స్టాక్ మార్కెట్లలో రిస్క్ ఉంటుంది. రిస్క్‌కు లోబడే పెట్టుబడులు పెడుతుండాలి. అవగాహన లేకుండా ఏదో తొందరలో ఇన్వెస్ట్ చేస్తే మాత్రం పెద్ద మొత్తంలో మోసపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని గుర్తుంచుకోవా లి. ఇటీవలి కాలంలో స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్టాలకు చేరుతున్న క్రమంలో కొత్తగా ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దీంతో డీమ్యాట్ అకౌంట్లు విరివిగా తెరుస్తున్నారు. ఈ ఏడాది స్టాక్ మార్కెట్లకు కలిసొచ్చిందనే చెప్పాలి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ రికార్డు గరిష్టాలకు చేరాయి. ఈ డిసెంబర్ నెలలో తొలి వారంలో వరుసగా పెరుగుకుంటూ సెన్సెక్స్ ఒక దశలో 70 వేల మార్కును, నిఫ్టీ 21 వేల మార్కును కూడా అధిగమించింది. అయితే ఇప్పుడు 2 రోజుల వ్యవధిలో నష్టపోతున్నాయి. అయినా ఈ నష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ దూసుకెళ్తోంది.




అదే ఆన్మోల్ ఇండియా లిమిటెడ్. ఈ స్టాక్ ఇవాళ మార్కెట్లు నష్టపోతున్నప్పటికీ లాభాల్లో ఉంది. షార్ట్ టర్మ్‌లో మంచి లాభాలు అందించింది. 6 నెలల్లో 30 శాతానికిపైగా రిటర్న్ అందించిన ఈ షేరు ఈ ఏడాదిలో ఇప్పటి వరకు చూసుకుంటే ఏకంగా 115 శాతం పెరిగింది. అంటే ఈ సంవత్సరం ఆరంభంలో ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే ఇప్పుడు వారి సంపద ఏకంగా రూ. 2.15 లక్షలకు చేరేది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 365.10 కోట్లుగా ఉంది. ప్రస్తుతం రూ. 64.15 దగ్గర ఈ స్టాక్ ధర ఉంది. 52 వారాల గరిష్ట విలువ రూ. 66 కాగా.. కనిష్ట విలువ రూ. 26.88గా ఉంది. 2023లో ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్ అందించిన స్టాక్స్‌లో ఆన్మోల్ షేరు ఒకటిగా చెప్పొచ్చు. ఈ కోల్ అండ్ మెటల్లాజికల్ కోక్ సప్లయర్ అండ్ ఇంపోర్టర్ కంపెనీ స్టాక్ ఈ క్రమంలో ఏడాది వ్యవధిలోనే రూ. 30 నుంచి రూ. 64.25కు చేరింది. ఇప్పుడు ఈ స్టాక్ రానున్న రోజుల్లో కూడా ముందుకు దూసుకెళ్లనున్నట్లు అంచనాలు ఉన్నాయి. లాంగ్ టర్మ్‌లో ఈ షేరు ధర రూ. 87కు చేరొచ్చని ప్రాఫిట్‌మార్ట్ సెక్యూరిటీస్ అంచనా వేసింది. అంటే ప్రస్తుత ధరతో పోలిస్తే మరో 35 శాతం ఎగబాకుతుందని అంచనా వేస్తున్నారు నిపుణులు. అయితే మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌కు లోబడి ఉంటాయి కాబట్టి.. ఇన్వెస్ట్ చేసేముందు నిపుణుల సలహా తీసుకోవాలి.

# ఐటీఆర్ డెడ్‌లైన్ మిస్సయ్యారా?

గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అంటే 2022-23 ఆర్థిక సంవత్సరం లేదా 2023-24 మదింపు సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసేందుకు జులై 31తోనే గడువు ముగిసిందన్న సంగతి తెలిసిందే. అయితే అప్పటిలోగా రిటర్న్ చాలా మంది సమర్పించలేకపోయారు. దీనికి చాలా కారణాలే ఉన్నాయి. అయితే దీని గురించి చింతించాల్సిన పని లేదు. ఇప్పటికీ ఐటీ రిటర్న్ దాఖలు చేయొచ్చు. దీనిని ఆలస్య రుసుముల కింద పరిగణించి ఫైన్ విధిస్తారు. దీనినే బిలేటెడ్ ఐటీఆర్ అని పిలుస్తారు. ఇన్‌కం టాక్స్ చట్టంలోని 234కింద ఈ లేట్ ఫీ చెల్లించాల్సి ఉంటుంది. కింద ఆలస్య రుసుం చెల్లించి డిసెంబర్ 31 వరకు రిటర్న్ దాఖలు చేసేందుకు ఆదాయపు పన్ను విభాగం వెసులుబాటు కల్పిస్తుంది. వార్షిక ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉన్న వారు రూ.1000, రూ. 5 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు రూ. 5 వేలు చెల్లించాలి. ఒకవేళ పన్ను చెల్లించాల్సి ఉంటే.. అదనంగా నెలకు ఒక శాతం వడ్డీ వసూలు చేస్తారు. దీర్ఘకాలిక మూలధన నష్టాలు ఉన్నవారు.. వీటిని వచ్చే ఏడాదికి బదిలీ చేసుకునే వీలు ఉండదు. టాక్స్ పరిధిలోకి రాని వారు ఎలాంటి రుసుములూ లేకుండా రిటర్న్ దాఖలు చేయొచ్చు. లేట్‌గా ఐటీఆర్ దాఖలుకు ముందే ఆలస్య రుసుం చెల్లించాల్సి ఉంటుంది. చలాన్ నంబర్ 280ని ఉపయోగించి పేమెంట్ చేయాలి. బ్యాంకులో కూడా ఆలస్య రుసుము చెల్లించొచ్చు. 2017-18 ఆర్థిక సంవత్సరం నుంచి ఆలస్య రుసుము ప్రవేశపెట్టారు. జులై 31- డిసెంబర్ 31 మధ్య అయితే రూ. 5 వేలు, తర్వాత మార్చి 31 వరకు రూ .10 వేలు జరిమానాతో లేట్ ఐటీఆర్ సమర్పించేందుకు అప్పట్లో అవకాశం ఇచ్చేవారు. 2021 బడ్జెట్ 2021లో ఈ రూల్ మారుస్తూ సెక్షన్ 234 లో సవరణలు చేశారు.

# ఇజ్రాయేల్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది..

గత రెండు నెలలుగా గాజాలో ఇజ్రాయేల్ జరుపుతోన్న దాడుల్లో ఇప్పటి వరకూ 18 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. బాంబు దాడులతో కూలిన భవనాల శిథిలాల కిందే మరెంతో మంది చిక్కుకుపోయారు. వారి ఆచూకీ తెలియడం లేదు. మొత్తం 23 లక్షల మంది గాజా వాసుల్లో 80 శాతం ఇళ్లను వదిలేసి ప్రాణ భయంతో వలస వెళ్లారు. ఆరోగ్య, ఆహార వ్యవస్థలు కుప్పకూలాయి. ఇజ్రాయేల్ విచక్షణారహితంగా సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకూ దాడులను కొనసాగించింది. ఇజ్రాయేల్-హమాస్ మధ్య రెండు నెలలుగా సాగుతోన్న యుద్ధం విషయంలో అమెరికా స్వరం మారింది. ఆ దేశ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహును.. అగ్రరాజ్యాధినేత జో బైడెన్ కఠిన పదజాలంతో హెచ్చరించారు. ఇజ్రాయేల్‌కు ప్రస్తుతం అమెరికా, ఐరోపా సమాఖ్య సహా అంతర్జాతీయంగా మద్దతు ఉందని.. కానీ, క్రమంగా దానిని కోల్పోవడం మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా, గాజాలో విచక్షణా రహితంగా చేస్తున్న దాడులే దీనికి ప్రధాన కారణమని బైడెన్ పేర్కొన్నారు. అమెరికా రాజధాని నగరం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఓ కార్యక్రమంలో బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలిక పరిష్కారానికి నెతన్యాహు ప్రభుత్వం అడ్డుపుల్ల వేస్తోందని ఆయన



విమర్శించారు. అక్టోబరు 7 నాటి క్రూరత్వానికి ప్రతిస్పందనగా ఇజ్రాయేల్‌కు మద్దతు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. అయినప్పటికీ, అమాయక పాలస్తీనియన్లను రక్షించడం ప్రాముఖ్యతను కూడా బైడెన్ నొక్కి చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మిత్రరాజ్యాల చర్యలతో ప్రస్తుత పరిస్థితిని నెతన్యాహు పోల్చడంపై బైడెన్ కౌంటర్ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ యుద్ధం తర్వాత అంతర్జాతీయ సంస్థలు మళ్లీ అలా జరగకుండా చూసేందుకు ఏర్పాటు చేశాయన్నారు. 9/11 దాడుల తర్వాత అమెరికా గతంలో చేసిన తప్పులను కూడా అతను అంగీకరించారు. “నెతన్యాహు నాకు మంచి మిత్రుడు.. కానీ, ప్రభుత్వంతో సహా ఆయన మారాల్సిన అవసరం ఉంది.. ఆయన ఓ నిర్ణయం తీసుకోవడాన్ని అక్కడి ప్రస్తుత అతివాద సంకీర్ణ ప్రభుత్వం కఠినంగా మార్చేసింది.. కొన్ని అంశాలను బీబీ (నెతన్యాహు నిక్‌నేమ్) అర్థం చేసుకొంటాడని నేను భావిస్తున్నాను. కానీ, ఆయన క్యాబినెట్, జాతీయ భద్రత మంత్రి బెన్ గ్విర్ ఎంత వరకు అర్థం చేసుకొంటారో చెప్పలేను.. ఆయనతో ఇప్పటికే పలు మార్లు మాట్లాడాను. ఇజ్రాయేల్ రక్షణ బాధ్యత అమెరికాతో ముడిపడి ఉంది. కానీ, ఆ దేశానికి ఐరోపా, ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు మద్దతు ఉంది.. కానీ, గాజాలో విచక్షణా రహిత బాంబింగ్ వల్ల ప్రస్తుతం వారు మద్దతు కోల్పోవ డం మొదలైంది’ అని వ్యాఖ్యానించారు. అంతేకాదు, 9/11 దాడుల అనంతర పరిణామాల నుంచి ఇజ్రాయేల్ పెద్దగా పాఠాలు నేర్చుకోలేదని బైడెన్ అభిప్రాయపడ్డారు. తాజా వ్యాఖ్యలతో జో బైడెన్, నెతన్యాహు మధ్య అభిప్రాయ భేదాలు మరోసారి బయటపడ్డాయి. ఇదే సమయంలో అమెరికా ప్రతిపాదించిన యుద్ధానంతర ప్రణాళికను నెతన్యాహు తిరస్కరించారు. ముఖ్యంగా డెమొక్రటిక్ పార్టీకి విరాళాలు ఇచ్చే వారి నుంచి ఒత్తిడి పెరగడం బైడెన్ స్వరంలో మార్పునకు కారణమైంది. మరోవైపు ఎర్ర సముద్రంలో హౌతీ రెబల్స్ తరచూ తమ దేశ నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో అమెరికా చర్యలు తీసుకోక పోతే తామే రంగంలోకి దిగుతామని నెతన్యాహు హెచ్చరించారు.

# మాయమైన డైమండ్ రింగ్..

సాధారణంగా మనది చిన్న వస్తువు ఏదైనా పోతే చాలా బాధపడుతూ ఉంటాం. అదే ఖరీదైన వస్తువు పోతే పోలీసులకు కంప్లైంట్ ఇస్తాం. ఇక్కడ ఏకంగా రూ.6.7 కోట్ల విలువైన డైమండ్ రింగ్ కనిపించకుండా పోయింది. అది కూడా ఓ హోటల్‌లో.దీంతో ఆ డైమండ్ రింగ్ ఓనర్ బాధ వర్ణణాతీతం. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగింది. అసలు ఆ రింగ్ ఎక్కడికిపోయింది. పర్యాటకులు, బిజినెస్‌మెన్‌లు దేశ విదేశాల్లో పర్యటనలు చేస్తూనే ఉంటారు. అక్కడ లగ్జరీ హోటల్‌లలో బస చేస్తారు. అక్కడే తింటూ ఉంటారు. ఇదే విధంగా ఒక హై క్లాస్ హోటల్‌కు వెళ్లిన విదేశీ మహిళకు ఊహించని పరిణామం ఎదురైంది. ఆమె వద్ద ఉన్న అత్యంత విలువైన డైమండ్ రింగ్ కనిపించకుండా పోయింది. దీంతో ఆ విషయాన్ని హోటల్ యాజమాన్యా నికి ఫిర్యాదు చేయడంతో అంతా కలిసి ఆ డైమండ్ రింగ్‌ను వెతికారు. ఆ హోటల్‌లో మొత్తం అణువణువు గాలింపు చేపట్టారు. 75 వేల యూరోలు అంటే భారత కరెన్సీలో ఆ డైమండ్ రింగ్ ధర రూ. 6.7 కోట్ల పై మాటే. దీంతో ఆ మహిళకు గుండె ఝుల్లుమంది. చివరికి అంతా కలిసి ఆ డైమండ్ రింగ్‌ను పట్టుకున్నారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది.

మలేషియాకు చెందిన ఓ పర్యాటకురాలు పారిస్‌లోని ఫస్ట్ అరోండిస్‌మెంట్‌లోని ప్రముఖ హోటల్ రిట్జ్‌కు వెళ్లారు. తన చేతికి ఉన్న డైమండ్ రింగ్‌ను అక్కడే ఉన్న టేబుల్‌పై పెట్టి భోజనం చేశారు. ఆ తర్వాత ఆమె ఆ ఉంగరాన్ని అక్కడే మర్చిపోయి బయటికి వెళ్లిపోయారు. అనంతరం చేతికి ఉంగరం లేదని గుర్తించి వచ్చి చూడగా.. ఆ టేబుల్‌పై డైమండ్ రింగ్ కనిపించలేదు. దీంతో ఆమె హోటల్ యాజమాన్యానికి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన వద్ద ఉన్న 6.51 క్యారెట్ డైమండ్ రింగ్ పోయిందని చెప్పారు. దాని విలువ అక్షరాలా 75 వేల యూరోలు అని పేర్కొన్నారు. అంటే మన కరెన్సీలో రూ.6.7 కోట్లకు పైనే ఉంటుంది. అంత ఖరీదైన డైమండ్ రింగ్ కనిపించకపోవడంతో ఆ పర్యాటకురాలు శోకసంద్రంలో మునిగిపోయింది.



అయితేతన డైమండ్ రింగ్ కనిపించకుపోవడంతో ఆ పర్యాటకురాలు రిట్జ్ హోటల్ సిబ్బందిపైనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. హోటల్‌లో జరిగిన ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రిట్జ్ హోటల్ భద్రతా సిబ్బంది కూడా ఆ డైమండ్ రింగ్ వెతికే పనిలో పడ్డారు. మొత్తం గాలింపు చేపట్టిన తర్వాత చివరికి వ్యాక్యూమ్ క్లీనర్‌లో ఆ డైమండ్ రింగ్‌ను గుర్తించారు. క్లీనింగ్ సమయంలో హౌస్ కీపర్ హోటల్ గదిని శుభ్రం చేస్తున్నప్పుడు.. ఈ డైమండ్ రింగ్ వ్యాక్యూమ్ క్లీనర్‌లోకి వెళ్లి ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు తన ఖరీదైన డైమండ్ రింగ్ దొరకడంతో ఆ పర్యాటకురాలు సంతోషం వ్యక్తం చేశారు. తన డైమండ్ రింగ్‌ను వెతికి పెట్టినందుకు హోటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# సొరంగాల్లోనే హమాస్ దళాల జలసమాధి..

గాజాలో ఇజ్రాయేల్ మరణ మృదంగం మోగుతూనే ఉంది. వైమానిక, భూతల దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ప్రజల మధ్యే పోరు సాగుతుండటంతో మరణాల సంఖ్య అధికంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పౌర మరణాల్లేకుండా పోరు సాగించాలని ప్రపంచ దేశాలు సూచిస్తున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచీ ఇప్పటి దాకా గాజాలో 18,000 మంది పౌరులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. మరోవైపు, హమాస్ స్థావరాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది ఇజ్రాయేల్.

హమాస్ అంతమే లక్ష్యంగా గాజాపై గత రెండు నెలల నుంచి ఇజ్రాయేల్ సేనలు విరుచుకుపడుతున్నాయి. బందీల విడుదల కోసం వారం రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో ఇజ్రాయేల్ మళ్లీ దాడులను షురూ చేసింది. హమాస్ దళాలను గాజా సొరంగాల్లోనే జలసమాధి చేసే వ్యూహాన్ని ఇజ్రాయేల్ డిఫెన్స్ ఫోర్సెస్ అమలు చేయడం ఆరంభించింది. ఇందులో భాగంగా గాజా మెట్రోగా పిలిచే హమాస్ సొరంగాల్లోకి సముద్రపు నీటిని పంపింగ్ చేస్తోంది. ఈ వ్యూహం ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని అమెరికా వర్గాలు వెల్లడించాయి.

సొరంగాల్లో పూర్తిగా నీరు నింపడానికి కొన్ని వారాల సమయం పడుతుందని అంచనావేస్తున్నారు. దీంతో హమాస్ దళాలు దాక్కున్న ఛాంబర్లు, బందీలను దాచిపెట్టిన ప్రదేశాలు, ఆయుధాగారాలు పూర్తిగా ధ్వంసమైపోతాయని భావిస్తున్నారు. కానీ, సముద్రపు నీరు కారణంగా గాజాలోని మంచి నీటి వనరులు దెబ్బతింటాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే, దీనిపై ఇజ్రాయేల్ దళాలు తక్షణమే స్పందించడానికి నిరాకరించాయి. కాగా, ఈ సొరంగాలను ధ్వంసం చేయడానికి బంకర్ విధ్వంసక బాంబులు, రసాయనాల వినియోగం, శునకాలను, రోబోలను, డ్రోన్లను పంపడం వంటి అప్షన్లను ఇజ్రాయేల్ డిఫెన్స్ ఫోర్సెస్ పరిశీలించాయి. చివరకు సముద్రపు నీటిని పంపాలని నిర్ణయించారు. ఐడీఎఫ్ చీఫ్ హెర్జీ హల్వీ మాట్లాడుతూ.. సొరంగాలను నీటితో నింపడం మంచి వ్యూహం అని వ్యాఖ్యానించారు. అంతకు మించి వివరాలను వెల్లడించేందుకు ఆయన నిరాకరించారు. ఇప్పటికే ఐదు భారీ పంపులను గాజా స్ట్రిప్‌కు తరలించినట్లు వార్తలొస్తున్నాయి.



మరోవైపు, ఈ ప్లాన్‌ను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యతిరేకించారు. ‘ఆ సొరంగాల్లో బందీలెవరూ లేరనే వాదనలు ఉన్నాయి. కానీ, నేను దానిని ధ్రువీకరించలేను.. ప్రతి పౌరుడి మరణం విషాదమే. ఇజ్రాయేల్ మాటలకు చేతలకు పొంతన ఉండాలని కోరుకుంటున్నాను’ అని పేర్కొన్నారు. ఇజ్రాయేల్ చర్యలతో అక్కడ భవనాల పునాదులకు సైతం ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాజా నుంచి ఈజిప్ట్‌లోకి సొరంగాలు తవ్వడం అక్కడి స్మగ్లింగ్ ముఠాలు, వ్యాపారులకు షరా మామూలే. 2015లో గాజా స్ట్రిప్-సినాయ్ ద్వీపకల్పం మధ్య సొరంగాలను మధ్యధరా సముద్ర జలాలను వదిలి ఈజిప్ట్ సైన్యం ధ్వంసం చేసింది. గాజా సరిహద్దుల్లోని సుమారు 14 కిలోమీటర్ల మేర భారీ పైపులతో నీటిని సొరంగాల్లోకి వదిలారు. అనంతరం ఈ సముద్రపు నీటిని చేపల పెంపకానికి వినియోగించారు. అప్పట్లో ఈ చర్యను అప్పట్లో పాలస్తీనా గ్రూపులు తీవ్రంగా ఖండించాయి. అంతేకాదు, ఆ ప్రాంతంలోని నేల, తాగునీటి వనరులు దెబ్బతిన్నాయనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ చర్య లక్షల మంది పాలస్తీనా వాసుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపినట్లు 2016లో ఓ నివేదిక వెల్లడించారు. తాము ఇజ్రాయేల్ అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఈజిప్ట్ అధ్యక్షుడు ఎల్-సిసి అప్పట్లో తెలిపారు. అక్టోబరు 7న హమాస్ ముష్కరులు ఇజ్రాయేల్‌లోకి చొరబడి.. మారణకాండకు తెగబడ్డారు. ఈ ఘటనతో ఇజ్రాయేల్ ప్రతీకార దాడులు మొదలుపెట్టింది. గాజాలోని హమాస్ దళాల స్థావరాలను బాంబులతో నేలమట్టం చేస్తోంది.

# టూత్‌పేస్ట్‌తో పళ్లేకాదు.. ఇవి కూడా మెరిపించేయండి..!



మన పళ్లను తళతళ మెరిపించడమే కాదు.. ఇంకా చాలా పనులే చేస్తుంది. టూత్‌పేస్ట్ ఇంకా ఎన్ని రకాలుగా వాడుకోవచ్చు.. ఏమి శుభ్రం చేయడానికి ఉపయోగ పడుతుందో ఈ స్టోరీలో చూద్దాం. కొన్నిసార్లు అనుకోకుండా కాఫీ కప్పు చేయి జారి.. నేలపై పడితే ఈజీగానే శుభ్రం చేసుకోవచ్చు. కానీ, అవి గోడ మీద పడితేనే.. ఆ మరకలను తొలగించడం చాలా కష్టం. ఈ మరకలను తొలగించడానికి టూత్‌పేస్ట్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. గోడపై టూత్‌పేస్ట్ మరకలను తొలగించడానికి.. టూత్‌పేస్ట్‌ను మరకలపై అప్లై చేసి రుద్దండి. అలా కొన్ని నిమిషాలు వదిలేసి.. ఆ తర్వాత తడి క్లాత్‌తో తుడవండి. ఇలా చేస్తే మరకలు మాయం అవుతాయి. వెండి సామన్లు క్లీన్ చేయడానికి చాలా కష్టపడుతుంటారు. టూత్‌పేస్ట్‌తో వెండి సామాన్లను తళతళ మెరిపించవచ్చు. టూత్‌పేస్ట్‌ను వెండి సామాన్లకు అప్లై చేసి.. ఆ తర్వాత తడి చేసుకుంటూ బ్రష్‌తో రుద్దండి. ఆ తర్వాత నీళ్లతో శుభ్రం చేయండి. ఇలా చేస్తే.. వెండి సామాన్లు నలుపు పోయి.. మంచిగా మెరుస్తాయి.

తెల్ల షూస్ త్వరగా మాసిపోతాయ్. వీటిని పూర్వస్థితికి తీసుకురావడం కాస్త కష్టమనే చెప్పాలి. మీ వైట్ షూస్ తిరిగి మెరవాలంటే.. టూత్ పేస్ట్ సహాయపడుతుంది. చెంచా చొప్పున వైట్ టూత్‌పేస్ట్, బేకింగ్ సోడా తీసుకొని, కొద్దిగా నీటిని కలిపి మరకలు ఉన్న చోట రాయండి. నీటితో తడి చేసుకుంటూ బ్రష్‌తో రుద్ది, ఆపై తడి వస్త్రంతో తుడిస్తే కొత్తవాటిలా మెరుస్తాయి. ఫోన్ ట్రాన్స్‌పరెంట్ కవర్లు.. కొన్ని రోజుల తర్వాత పసుపు రంగులోకి మారతాయి. వాటిని తిరిగి మెరిపించడానికి.. టూత్‌పేస్ట్ సహాయపడతాయి. మీ ఫోన్ కవర్ మీద.. దాని మీద కొన్ని నీళ్లను చిలకరించి, తెల్లని పేస్టుతో రుద్ది కాసేపు అలా వదిలేయండి. తర్వాత నీటితో శుభ్రం చేస్తే కొత్తదానిలా కనిపిస్తుంది.

# ఈ 3 పనులు చేసేవారికి త్వరగా ముసలితనం వస్తుందట..







ఎన్ని ఏళ్ళొచ్చినా యంగ్‌గా కనిపించాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ, తెలిసీతెలియక చేసే కొన్ని తప్పుల వల్ల త్వరగా ముసలివారైపోతారట.. అవేంటో తెలుసుకోండి. ఈ 3 పనులు చేసేవారికి త్వరగా ముసలితనం వస్తుందట..వయసు పెరుగుతుందంటే ఎవరికైనా అందంగా కనిపించే విషయంలో కాస్తా భయమే ఉంటుంది. అందుకే ఎప్పుడు కూడా చిన్నవారిగానే కనిపించేందుకు యంగ్ లుక్‌ని ఇచ్చే క్రీమ్స్, ప్రోడక్ట్స్ వాడడం, మంచి డైట్, ఎక్సర్‌సైజ్ చేయడం వంటి ఫాలో అవుతారు. తమని తాము చిన్నవారిలా చూసుకునేందుకు ఆరాటపడతారు. కొన్ని తప్పులు చేయకుండా ఉండాలి. అవేంటో తెలుసుకోండి.





ఎక్కువగా పని.. సామర్థ్యానికి మించిన పని చేయడం వల్ల త్వరగా వృద్ధాప్య ఛాయలు కనిపించేలా చేస్తాయని చెబుతున్నారు నిపుణులు. ఏ పని అయినా పట్టుదలతో పాటు క్రియేటివిటీగా చేస్తే త్వరగా పనులు పూర్తవ్వడమే కాకుండా శ్రమ తగ్గుతుంది. కాబట్టి, స్మార్ట్‌గా ఆలోచించి అలా పనిచేయడం చాలా ముఖ్యం. అతిగా తినడం.. మనం ఆరోగ్యంగా ఉండడానికి ఆహారం ఎంత ముఖ్యమో, అందంగా కనిపించడంలోనూ డైట్ అంతే కీ రోల్ పోషిస్తుంది. ఆహారం ఎంత తినాలో తెలిసి ఉండడం చాలా ముఖ్యం. ఫుడ్ ఎక్కువగా తిన్నా, తక్కువగా తిన్నా అంత మంచిది కాదు. ముఖ్యంగా ఎక్కువగా తిన్నామంటే బరువు పెరిగి త్వరగా ముసలి వారిలా కనిపిస్తారని చెబుతున్నారు నిపుణులు.


నిద్ర.. ఇది కూడా త్వరగా ముసలివారిలా కనిపించేలా చేస్తుంది. ఎక్కువగా నిద్ర పోయినా, అసలే నిద్రలేకపోవ డం వల్ల అకాల వృద్ధాప్యం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే నిద్రసరిగ్గా ఉండేలా చూసుకోండి.

చివరిగా.. వృద్ధాప్యం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వస్తుంది. దానికి కంగారు పడాల్సిన అవసరం లేదు. కానీ, మనసులో ముసలితనం వచ్చినట్టుగా ఫీల్ అయితే వయసులో కూడా ముసలివారిలానే ఫీల్ అవుతారు. కాబట్టి, థింక్ యంగ్.. స్టే యంగ్..

# గ్యాస్, ఎసిడిటీ సమస్యలు రావు..!







ఈ రోజుల్లో పని ఒత్తిడిని తట్టుకోవాలంటే.. ఏడాదికి ఒకసారైనా టూర్లకు వెళ్లాల్సి ందే. తెలియని ప్రదేశాలకు వెళ్తే.. మనలో తెలియని ఉత్సాహం నిండుతుంది. ఈ రోజుల్లో చాలామంది గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతు న్నారు. ఇలాంటి వారు టూర్స్‌కు వెళ్లినప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. జీర్ణ సమస్యల వల్ల.. టూర్ కూడా సరిగ్గా ఎంజాయ్ చేయలేరు. విహారయాత్రకు వెళ్లేవారు.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యలు ఉండవని నిపుణులు అంటున్నారు. బ్రేక్‌ఫాస్ట్ తక్కువ గా తినండి..కొంతమంది బ్రేక్‌ఫాస్ట్ హెవీ గా తింటూ ఉంటారు. టూర్లకు వెళ్లినప్పు డు హెవీగా తింటే.. రోజంగా హెవీగా, ఇబ్బందిగా అనిపిస్తుంది. దీంతో, ఏ పనీ సరిగ్గా చేయలేరు. బ్రేక్‌ఫాస్ట్ తక్కువగా తిన్నా.. త్వరగా నీరసం వచ్చేస్తుంది. మీరు టూర్‌లో ఉన్నప్పుడు మీ బ్రేక్‌ఫాస్ట్‌లో నట్స్, డ్రై ఫ్రూట్స్ వంటి బలవర్ధకమైన ఆహారం చేర్చుకోండి. ఇలా చేస్తే.. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు.

ఫ్రెష్ ఫుడ్ తినొచ్చు.. కొంతమంది టూర్లకు వెళ్లినప్పుడు.. లోకల్ ఫుడ్ తినడానికి జంకుతారు. అవి పడకపోతే.. హెల్త్ పాడవుతుందని అనుకుంటూ ఉంటారు. అయితే తాజాగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదంటున్నారు నిపుణులు. ఒకేసారిగా కాకుండా.. మితంగా ఎక్కువసార్లు తింటే మంచిది.

ఇంటి నుంచి తీసుకెళ్లండి.. కొంతమందికి బయట ఫుడ్ పడదు. కాబట్టి, ఇంటి నుంచే కొన్ని రకాల పదార్థాలను తీసుకెళ్లడం మంచిదంటున్నారు నిపుణులు. ఒకవేళ బయట ఫుడ్ తిన్నా.. ఒకేసారి ఎక్కువగా కాకుండా తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తింటే ఎలాంటి సమస్యా ఉండదు. కొంతమంది అజీర్తి సమస్యలతో టూర్ ఎంజాయ్ చేయలేరు. ఇలాంటి వారు వారి డైట్‌లో పెరుగు తప్పకుండా తీసుకోవాలి. అలాగే శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం కోసం క్రమం తప్పకుండా నీళ్లు తాగుతుండాలి.

# కాలి గోర్ల చివర్లలో నొప్పి, వాపుగా ఉందా..







చాలా మందికి కాలి బొటనవేళ్ళల్లో నొప్పిగా ఉంటుంది. చివర్లకి వాపు వచ్చి నొప్పిగా అనిపిస్తుంది. దీనికి గోళ్ళ ఫంగస్ కారణం. మరి దీనికి ఎలాంటి టిప్స్ పాటించాలో ఇప్పుడు చూద్దాం. నెయిల్ ఫంగస్. గోర్లలో ఫంగస్ కారణంగా చాలా సార్లు సమస్య వస్తుంది. దీంతో వేళ్ళలో నొప్పి ప్రారంభమవుతుంది. అది అలానే కొనసాగితే గోర్ల ఆకృతి, రంగు కూడా మారుతుంది. దీనికి చక్కని ఇంటి చిట్కాలు ఉన్నాయి. వీటిని ఫాలో అయితే సమస్య చాలా త్వరగా తగ్గిపోతుంది. కారణాలు.. గోర్ల నొప్పి, పుండ్లు కావడానికి కొన్నిసార్లు సరిగా క్లీన్ చేయకపోవడం, ఇన్ గ్రోన్ టో నెయిల్స్ కారణంగా సమస్య వస్తుంది. చాలా మంది ఈ సమస్యతో బాధపడుతుంటారు. దీని వల్ల నొప్పి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని ఇంట్లోనే తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోండి.

యాపిల్ సైడర్ వెనిగర్.. ఇందులో ఎక్కువగా యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కాస్తా నీటిలో యాపిల్ సైడర్ వెనిగర్ వేసి అందులో పాదాలని ఉంచండి. ఎసిటిక్ యాసిడ్ అనే సమ్మేళనం ఏండే ఈ వెనిగర్ మీ యాసిడ్ ఇన్ఫెక్షన్ వ్యాప్తిని తగ్గించడంలో హెల్ప్ అవుతుంది. దీని వాసనని తట్టుకోలేని వారు ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కలపొచ్చు.

బ్లాక్ టీ.. గోళ్ళ ఫంగస్ సమస్యని దూరం చేసేందుకు బ్లాక్ టీ కూడా టానిక్‌లా పని చేస్తుంది. ఇది గోళ్ళ ఫంగస్, ఇన్ఫెక్షన్ పెరుగుదలని తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. దీని కోసం మీరు డీకాషన్ తయారు చేసి అది గోరువెచ్చగా అయ్యాక కాళ్ళని అందులో నానబెట్టండి.





వెల్లుల్లి.. వెల్లుల్లి శక్తివంతమైన యాంటీ మైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇందులో అలిసిన్ అనే యాంటీ ఫంగల్ ఏజెంట్ ఉంది. దీనిని నేరుగా దంచి పెట్టడం లేదా రసం రాయండి. అరగంట అలానే ఉంచి తర్వాత క్లీన్ చేయండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా ఫంగస్‌కి కారణమయ్యే తేమని గ్రహించగలదు. బేకింగ్ సోడాను కొద్దిగా నీటితో కలిపి పేస్టులా చేయండి. దీనిని ఇన్‌గ్రోన్ గోర్ల చుట్టూ రాయండి. 15 నుండి 20 నిమిషాల పాటు ఉంచి తర్వాత గోరువెచ్చని నీటితతో క్లీన్ చేయండి.


నిమ్మరసం.. అనేక రకాల ఆరోగ్య సమస్యలకి పరిష్కారమని చెప్పొచ్చు. ఇన్ఫెక్షన్లని దూరం చేయడానికి నిమ్మరసం బాగా పనిచేస్తుంది. నిమ్మరసాన్ని రాయడం వల్ల సమస్య చాలా వరకూ తగ్గుతుంది.

# యాంటీ ఆక్సిడెంట్ రిచ్ డైట్..









రోజంతా అలసటగా అనిపిస్తుందా..? ఎలాంటి కారణంగా లేకుండాకండరాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్నారా..? మీ చర్మం నిర్జీవంగా మారిందా..? నీరసంగా, నిస్సత్తువగా ఉంటుందా..? మీ సమాధానం అవునూ అయితే.. మీ ఆహారంలో యాంటీఆక్సిడెంట్లను ఎక్కువగా తీసుకోవాలి. యాంటీఆక్సిడెంట్లు.. మీ శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి రక్షించడానికి సహాయపడతాయి. మనం రోజూ తీసుకునే ఆహారం ద్వారా ఉత్పత్తి అయ్యే టాక్సిన్స్, ఆక్సిడెంట్లను బయటకు పంపడంలో యాంటీఆక్సిడెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి. మన శరీరంలో వ్యర్థాలు ఎక్కువగా పేరుకుంటే.. ఇమ్యూనిటీ వీక్ అవుతుంది, ఆరోగ్యం క్షీణిస్తుంది. అందుకే, మన డైట్‌లో యాంటీఆక్సిడెంట్ రిచ్ ఆహారం తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. యాంటీఆక్సిడెంట్ వల్ల టాక్సిన్స్‌ను తొలగిస్తుంది.. హార్వర్డ్ మెడికల్ స్కూల్ ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం శరీరంలో పేరుకున్న టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు తమ స్వంత ఎలక్ట్రాన్‌లను దానం చేసి.. ఫ్రీ రాడికల్స్‌ను న్యూట్రల్ చేస్తుంది. ఈ ప్రక్రియ మీ శరీర కణాలలోని.. ఇతర అణువులకు హాని కలిగించే.. ఆక్సిడెంట్ల గొలుసు ప్రతిచర్యను విచ్ఛిన్నం చేస్తుంది.

శక్తిని మెరుగుపరుస్తుంది.. ఇది శరీరాన్ని డిటాక్స్ చేసి.. శరీర సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది మీ శరీరానికి శక్తిని అందిస్తుంది. జర్నల్ ఆఫ్ క్లినికల్ బయోకెమిస్ట్రీ న్యూట్రిషన్‌లో ప్రచురించిన పరిశోధన ప్రకారం, యాంటీఆక్సిడెంట్-రిచ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల “ఏరోబిక్ గ్లూకోజ్ మెటబాలిజం” ద్వారా శక్తి ఉత్పత్తిని పెంచవచ్చు.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.. యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను నాశం చేసే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తుంది. ఇది ధమనుల ద్వారా రక్తం, ఆక్సిజన్ ప్రవాహాన్ని మెరుగుపరుస్తుందని, గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుందని.. అధ్యయనాలు చెబుతున్నాయి.

చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.. యాంటీఆక్సిడెంట్లు.. చర్మాన్ని సూర్యరశ్మి నుంచి రక్షిస్తాయి. మీ కణాలలో రక్త ప్రసరణను పెంచుతాయి, చర్మ తేమను నిర్వహిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు.. వృద్ధాప్య ఛాయలు తర్వగా రాకుండా అడ్డుకుంటాయి.

కంటి చూపును రక్షిస్తాయి.. పీర్ - రివ్యూడ్ జర్నల్ ప్రకారం ఆకుపచ్చ కూరగాయలలో ఉండే.. లుటిన్, జియాక్సింతిన్ వంటి పోషకాలు యాంటీఆక్సిడెంట్‌లుగా పనిచేస్తాయి. ఇవి కంటి సంబంధిత సమస్యల ముప్పును తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. విటమిన్ సి, ఇ కూడా యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి కంటి సమస్యలను నివారిస్తాయి.

ఈ ఫుడ్స్‌లో ఉంటాయి.. యాంటీ ఆక్సిడెంట్లు ఆహారం ద్వారానే వస్తాయి. ఆకు కూరలు, కాయగూరలు, పండ్లలోనే ఇవి లభిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు.. ఎక్కువగా క్యారెట్, క్యాబేజీ, టమాట, ఉల్లి, దుంపలు, బీన్స్, చిక్కుళ్లు, యాపిల్, దానిమ్మ, ద్రాక్ష, బొప్పాయి, గ్రీన్ టీ, ఆలీవ్ ఆయిల్, తెనే లాంటి వంటి ఆహార పదార్థాల్లో ఎక్కువగా కనిపిస్తాయ్.

# బొప్పాయి జ్యూస్ తాగితే ఈ లాభాలన్నీ పక్కా..









బొప్పాయి పండు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది. దీనిని తాగడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి. రోజూ బొప్పాయి జ్యూస్ తాగితే ఈ లాభాలన్నీ పొందడం పక్కా.. పిల్లల నుంచి పెద్దల వరకూ ఇష్టపడే పండ్లలో బొప్పాయి పండు ఒకటి. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ బొప్పాయి రసాన్ని 30 నుండి 50మిల్లీ లీటర్ల వరకూ రోజూ తీసుకుంటే కొన్ని లాభాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు నిపుణులు.

హెల్త్ బెనిఫిట్స్.. బొప్పాయి పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. దీంతో బరువు తగ్గుతుంది. దీంతో పాటు జీవక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది ముఖ్యంగా పిల్లల్లో కడుపులోని పురుగులని చంపుతుంది. దీంతో పాటు చాలా లాభాలు ఉన్నాయి.

పీరియడ్ పెయిన్స్.. బొప్పాయిలో గర్భాశయంలోని వ్యర్థాలు, ట్యాక్సిన్స్‌ని బయటకు పంపే శక్తి ఉంది. ఇది రుతుస్రావం సమయంలో వ్యర్థాలను బయటకు పంపుతుంది. కడుపు నొప్పిని తగ్గిస్తుంది. గర్భం దాల్చాలనుకునే మహిళలు దీనికి దూరంగా ఉంటే చాలా మంచిది. దీనిని రోజుకి 30 మిల్లీగ్రాముల వరకూ తీసుకోవచ్చు. ఇందులో హార్మోన్ల అసమతుల్యతని కూడా హెల్ప్ చేస్తుంది.

బొప్పాయిలో విటమిన్ ఎతో పాటు యాంటీ ఆక్సిడెంట్స్, ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. కాబట్టి, జ్యూస్‌ని తక్కువగా మోతాదులో ఉంటాయి. ముఖ్యంగా పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్, మహిళల్లో రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

శరీర బరువు తగ్గడం.. పండ్లు బరువు తగ్గించేందుకు బొప్పాయి పండు హెల్ప్ చేస్తుంది. ఇందులోని ఫైబర్ ఎక్కువగా ఉండడం చాలా మంచిది. దీని వల్ల జీర్ణ సమస్యలు, మలబద్ధకం దూరమవుతుంది. ఇందులో విటమిన్ ఎ సహా పోషకాలు ఉంటాయి. దీంతో జీర్ణక్రియ పెరిగి చెడు కొలెస్ట్రాల్ కొవ్వుని తగ్గిస్తుంది. రోజూ ఉద యాన్నే బొప్పాయి తీసుకుంటే బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. చర్మ కాంతి చర్మాన్ని అందంగా మార్చడంలోనూ ఈ పండ్లు చాలా కీ రోల్ పోషిస్తాయి. ఇందులో విటమిన్ ఎ, పొటాషియలు ఉన్నాయి. ఇవి చర్మ సమస్యల్ని దూరం చేసి చర్మాన్ని హైడ్రేట్ చేస్తాయి. ఇది చర్మంలో మృతకణా లను దూరం చేసి ముఖానికి రక్త ప్రసరణ పెంచి డార్క్ కాంప్లెక్షన్ ని తగ్గించి మంచి రంగు వస్తుంది.

ఇమ్యూనిటీ.. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఇమ్యూనిటీని పెంచుతాయి. దీంతో చాలా వరకూ సీజనల్ సమస్యలు, జ్వరం, జలుబు వంటి సమస్యల్ని దూరం చేస్తుంది.

# పరిశ్రమల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిట్ జరగాలి



పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఇది ఒక్క పాశమైలారం గురించే కాదు... దేశమంతా ఇదే దుస్థితి నెలకొంది. ప్రధానంగా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు వ్యవహారం సద్దుమణిగాక పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రమాదాల్లో ఎంతమంది మరణించారో కూడా లెక్కలు తెలియడం లేదు. సరికదా తెలుసుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే పారిశ్రామిక వాడలు ఉన్న ప్రాంతాల్లో వంద పడకల బర్న్స్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అనుసరించేలా ఒత్తిడి తేవాలి. ఇప్పటికే పాశమైలారంనకు సంబంధించి అనేకమంది బాధితులు ఆస్పత్రి ముందు వచ్చి రోదిస్తున్నా..స్పందించడం లేదు. మావారు ఏమయ్యారన్న ప్రశ్నలకు సమాశానం రావడం లేదు. ప్రమాదం జరిగిన సోమవారం నాడు పరిశ్రమలోకి ఎంతమంది వెళ్లారనడానికి సరైన లెక్కలు లేవు. దీనికి కూడా కారణం ఉంది. మనుషులతో పాటు, రికార్డులు కూడా బుగ్గికావడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది తీవ్రంగా గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది. కొందరి గుర్తింపు భారంగా మారింది. డిఎన్ఎ టెస్టులు కూడా కష్టంగానే మారాయి. బూడిదకుప్పల నుంచి డిఎన్ఎ టెస్టు చేయడం సాధ్యం కావడం లేదని సమాచారం. ఇకపోతే ఉద్యోగానికి వెళ్లిన వారెంతమంది అన్నది ప్రాథమికంగా తేల్చాలి. అప్పుడే ఎంతమంది చనిపోయారన్నది తెలుస్తుంది. ఎందుకంటే నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు బూడిద కుప్పలుగా మారారు. డిఎన్ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన దుస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే తమవారు ఏరీ అని అడిగే వారి కుటుంబాలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం, అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంగా చెప్పుకోవాలి. హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపు ఏమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగుచూసిన పాపానే పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజిసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా గుర్తించి, కఠిన చర్యలకు ఉపక్రమించాలి. యాజమాన్యాలు అత్యాశతో రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడం తోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రతాపరమైన పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తున్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని,యాజమాన్యా ల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన తీరు పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనం గా చూడాలి. కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని, సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. కార్మికుల సంక్షేమం ద్వారానే సంస్థలు బలపడాలి తప్ప, కార్మికులను పొట్టన పెట్టుకుని ముందుకు సాగాలన్న విధానాలకు పాతరేయాలి. ముందుగా తెలంగాణ, ఎపిల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టాలి. ఆయా పరిశ్రమల్లో నాణ్యతాపరమైన, భద్రతాపరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది విశ్లేషించాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలం.

# రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం



హైదరాబాద్ : లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. 2014 విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని ఏ రోజు మోడీ ప్రభుత్వాన్ని రాహుల్ నిలదీయలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు.ఎంత పెరిగినా గొర్రెకు బెత్తడే తోక అన్నట్టు ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ సాధించింది ఏం లేదన్నారు కేటీఆర్. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఏడాది పూర్తి చేసుకుంటున్న రాహుల్.. తెలంగాణ సమస్యలు, ఈ ప్రాంతానికి హక్కుగా రావాల్సిన అంశాల మీద ఏ రోజు కూడా మాట్లాడలేదన్నారు. తెలంగాణకు ద్రోహం చేయడంలో బీజేపీతో రాహుల్ గాంధీ కలిసి పనిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు.తెలంగాణ రైతుల నోట్లో మట్టి కొట్టే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రాహుల్ మౌనంగా ఉండడం ముమ్మాటికి కుట్రే అన్నారు కేటీఆర్. గోదావరిలో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన వాటాను తన గురువు చంద్రబాబుకు రేవంత్ రెడ్డి ధారాదత్తం చేస్తుంటే ఆపకుండా రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనాయకత్వం ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.2014 పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుపై నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని ఇప్పటి వరకు రాహుల్ గాంధీ ప్రశ్నించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కాళేశ్వరం లేదా పాలుమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గురించి కేంద్రాన్ని రాహుల్ ఎందుకు నిలదీయడం లేదో చెప్పాలన్నారు. విభజన చట్టంలో ఉన్న ఐటి ఇన్వెస్టిమెంట్ రీజియన్ ను 2015లోనే మోడీ ప్రభుత్వం రద్దు చేస్తే రాహుల్ గాంధీ మాట మాట్లాడకుండా కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలికారన్నారు. వరంగల్ ప్రజల చిరకాల కోరిక అయిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ విషయంలో కూడా రాహుల్ వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ఇక బొగ్గు బ్లాక్‌లను కేటాయించకుండా తెలంగాణ కొంగు బంగారం సింగరేణి అస్థిత్వాన్నే మాయం చేయాలనుకున్న మోడీ ప్రభుత్వ కుట్రలపై రాహుల్ గాంధీ ఏ రోజు కూడా లోక్‌సభలో మాట్లాడలేదన్నారు.ఎలాగైనా అధికారంలోకి రావాలని

ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అమలుచేయలేక రేవంత్ రెడ్డి చతికిలపడితే రాహుల్ తప్పించుకు తిరుగుతున్నారని కేటీఆర్ విమర్శించారు. హామీల అమలుకు తనదే గ్యారంటీ అని గప్పాలు కొట్టిన రాహుల్, ఇప్పుడు తెలంగాణకు రాకుండా ముఖం చాటేశారన్నారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ను గెలిపించిన తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చిన శాపం రేవంత్ సర్కార్ అని కేటీఆర్ మండిపడ్డారు.

# చిత్రాల పైరసీతో భారీ బిజినెస్



**కేటుగాడిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు**

హైదరాబాద్: టాలీవుడ్‌లో విడుదలైన పలు భారీ చిత్రాలను పైరసీ చేసి.. వాటి ద్వారా

భారీగా నగదు దండుకుంటున్న కిరణ్ కుమార్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి భారీగా పైరసీ సినిమా ్గ÷ల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కిరణ్ కుమార్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు విచారిస్తున్నారు. టాలీవుడ్‌లో దాదాపు 40 పెద్ద సినిమాలను అతడు పైరసీ చేసినట్లు గుర్తించారు. ఈ సినిమాలను హెచ్‌డీ ప్రింట్ రూపంలో పైరసీ చేసి విక్రయించినట్లు కనుగొన్నారు.

ఈ భారీ చిత్రాలను పైరసీ చేయడం వల్ల టాలీవుడ్ పరిశ్రమకు రూ. 3,700 కోట్లు నష్టం వాటిల్లిందని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. మరోవైపు కామ్ కార్డ్ ద్వారా సినిమాలను పైరసీ చేసినట్లు పోలీసుల ఎదుట కిరణ్ కుమార్ ఒప్పుకున్నాడు. సినిమా థియేటర్లలోనే పైరసీ చేసి వాటిని అతడు మాఫియాకి విక్రయించేవాడు. వన్ తమిళ్ ఎమ్‌వీ సంస్థకు ఈ పైరసీ సినిమాలను అతడు విక్రయించాడు. ఇలా ఒక్కొక్క సినిమాకి అతడు 400 క్రిఎ÷–టో కరెన్సీని తీసుకున్నాడు. స్ప్రింటోతోపాటు బిట్ కాయిన్స్ రూపంలో వారి నుంచి కిరణ్ కుమార్ నగదు వసూల్ చేశారు. బిట్ కాయన్స్, క్రిప్టో రూపంలో వచ్చిన నగదును గూగుల్ పే ద్వారా ఇండియన్ కరెన్సీకి అతడు మార్చుకున్నట్లు విచారణలో సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఇటీవల విడుదలైన కన్నప్ప, పెళ్లికాని ప్రసాద్, గేమ్ చేంజర్, రాజధాని సినిమాలకు చెందిన ్గ÷ల్స్‌ను కిరణ్ కుమార్ నుంచి సైబర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ల్గ÷దరాబాద్ థియేటర్లలోనే కామ్ కార్డు ద్వారా కిరణ్ ఈ సినిమాలు రికార్డింగ్ చేసినట్లు సైబర్ పోలీసులు గుర్తించారు. ఏడాదిన్నర కాలంలో దాదాపు 40 పెద్దపెద్ద సినిమాలను పైరసీ చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. వాటిల్లో తెలుగు, తమిళ సినిమాలు ఉన్నాయి. ఇప్పటివరకూ 65 సినిమాలను రికార్డు చేసినట్లు కిరణ్ కుమార్ పేర్కొన్నారు. వన్ తమిళ్‌బ్లాస్టర్, వన్ తమిళ్‌ఎమ్‌వీ, 5 మూవీరూల్జ్, వెబ్ సైట్లకు ఈ పైరసీ సినిమాలను విక్రయించినట్లు తెలుస్తోంది.

తండేల్, సింగిల్, కిస్మత్ (హిందీ), రోమాంటిక్, గేమ్ ఆన్, పెళ్లి కానీ ప్రసాద్, రాజధాని ్గ÷ల్స్, ప్రతిరోజు పండుగే చిత్రాలు అతడు పైరసీ చేసిన జాబితాలో ఉన్నాయి. సినిమా హాళ్లకు వెళ్లి అనువైన చోట టిక్కెట్ బుకింగ్ చేసుకుని పైరసీకి ప్లాన్ చేసాడని గుర్తించారు.

--------

# అమెరికా ఆంక్షలపై అధ్యయనం

## లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నాం వాషింగ్టన్ మీడియా సమావేశంలో జైశంకర్

వాషింగ్టన్: రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వాషింగ్టన్‌లో మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. 'మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలని పేర్కొన్నారు. క్వాడ్ సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ,తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జఠిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు

ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లిండ్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధం వలే ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించ నున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్– అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ జైశంకర్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

# వ్యాక్సిన్‌లపై సిద్ధరామయ్య వ్యాఖ్యలు అసత్యం

న్యూఢిల్లీ: హసన్ జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యక్తంచేసిన అనుమానాలను తాజాగా బయోకాన్ చీఫ్ కిరణ్ మంజుదార్ షా తోసిపుచ్చారు. సిద్ధరామయ్య వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. సిద్ధరామయ్య అనుమానాలను తోసిపుచ్చిన ఆమె.. సీఎం వ్యాఖ్యలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయన్నారు. 'భారత్‌లో అభివృద్ధి చేసిన కొవిడ్–19 వ్యాక్సిన్‌లు అత్యవసర వినియోగ అధికార చట్టం కింద ఆమోదించడం జరిగింది. భద్రత, సమర్థత కోసం ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగానే ఇది తయారైంది. ఈ వ్యాక్సిన్‌లపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయొద్దని కూడా సూచించారు. ఇవి లక్షల మంది ప్రాణాలను కాపాడాయి. ప్రజలపై దుష్పరిణామాలు సంభవించిన కేసులు చాలా అరుదుగా చోటుచేసుకున్నాయి. ఈ వ్యాక్సిన్లపై నిందలు వేయడం మానేసి దాని అభివృద్ధి వెనక ఉన్న సైన్స్‌ను గుర్తించడం చాలా ముఖ్యం అని ఆమె తెలిపారు.

ఇదిలాఉండగా.. యువత ఆకస్మిక మరణాలకు జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే కారణం తప్ప, కొవిడ్ వ్యాక్సిన్ కాదని బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టంచేసింది. భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), దిల్లీ ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనాల్లో ఈ విషయం తేలిందని పేర్కొంది. దేశీయంగా తయారైన కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తున్నాయని, తీవ్ర దుష్పరిణామాలు సంభవించిన ఉదంతాలు అత్యంత అరుదుగా కనిపించాయని ఐసీఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) అధ్యయనాలు వెల్లడించినట్లు వివరించింది. అయితే గత నెలలో హసన్ జిల్లాలో గుండెపోటుతో 20 మందికి పైగా మరణించడం పై సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మరణాలకు కచ్చితమైన కారణాన్ని గుర్తించి పరిష్కారాలు కనుగొనేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పది రోజుల్లో దీనిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొవిడ్ వ్యాక్సిన్లను ప్రజలకు తొందరపాటుగా ఆమోదించడం, పంపిణీ చేయడం కూడా మరణాలకు కారణం కావొచ్చని అనుమానం వ్యక్తంచేశారు. ఇటీవల పలు అధ్యయనాలు ఈ వ్యాక్సిన్లతో గుండెపోటు పెరుగుదలకు కారణమవుతాయని వెల్లడించాయన్నారు. దీనిపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని కమిటీని ఆదేశించినట్లు తెలిపారు.

# మాలిలో ముగ్గురు భారతీయులు కిడ్నాప్

న్యూఢిల్లీ: మాలిలో ముగ్గురు భారతీయులు కిడ్నాప్‌కు గురయ్యారు. ఈ విషయాన్ని భారత విదేశాంగశాఖ గురువారం ధ్రువీకరించింది. పశ్చిమ మాలిలోని కాయెస్ ప్రాంతంలోని డైమెండ్ సిమెంటు ఫ్యాక్టరీలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈనెల 1న ఈ ప్రాంతంలో సాయుధ దుండగులు దాడి చేసి.. అక్కడి కార్మికులను బందీలుగా తీసుకెళ్లారు. వారిలో భారత్‌కు చెందిన ముగ్గురు కార్మికులు ఉన్నారు. అల్‌ఖైదా అనుబంధ సంస్థ జమాత్ నుస్రత్ అల్ ఇస్లాం వాల్ ముస్లిమిన్ ఈ దాడిని తామే చేశామని ప్రకటించింది. కిడ్నాప్‌కు గురయిన వారి వివరాలను విదేశాంగశాఖ వెల్లడించలేదు. మాలి రాజధాని బమాకోలోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులు, పరిశ్రమ యాజమాన్యంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతుందని విదేశాంగశాఖ తెలిపింది. ఘటనను భారత్ తీవ్రంగా ఖండించింది. బందీలను సురక్షితంగా, త్వరగా విడుదల చేయడానికి మాలీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈసందర్భంగా మాలిలోని భారతీయ పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. సాయం కోసం మన రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించింది.

# నైరుతి ముఖం చాటేయడంతో ఆందోళన రాయలసీమలో వేరుశనగాకు కష్టకాలం



**విజయవాడ:** మరోమారు ఖరీఫ్‌పై నైరుతి తీవ్ర ప్రభావం చూపింది. పలు జిల్లాల్లో ఇప్పటికీ చినుకు జాడ లేదు. దీంతో పంటలు ఆలస్యం కవాడంతో పాటు, పలు జిల్లాల్లో వేసిన విత్తనాలు

వట్టిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఎప్పటి కంటే కాస్తంత ముందుగా మే 26, 27 తేదీల్లో రాష్ట్రాన్ని పలకరింయాయి. దీంతో వానలు పడతాయని, ఖరీఫ్ పంటల సాగుపై రైతుల్లో ఆశలు చిగురించాయి. అంతలోనే రుతుపవనాలు సుదీర్ఘకాలం ముఖంచాటేయడంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. తిరిగి వారం రోజులుగా రుతుపవనాల్లో కదలిక రావడంతోపాటు అల్పపీడనం, ఉపరితల ఆవర్తనాల వలన కొద్దిపాటి వానలు కురుస్తున్నాయి. కాగా రుతుపవనాల ఆగమనంతో సీజన్ మొదటి నెల జూన్లో సాధారణ వర్షం పడటం మామూలే. కానీ వర్షాలు పడకపోవడంతో పాటు, ఉష్ణోగ్రతలు పెరగడంతో పంటలు వేసుకునే వారికి ప్రతికూల వాతావరణం ఏర్పడింది. దీంతో ఎపిలో8 జిల్లాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. తెలంగాణలోనూ ఉత్తర, దక్షిణ జిల్లాల్లో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. రాయలసీమలో వేరుశనగ రైతులు వానల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం అరకొరగా సబ్సిడీపై అందిస్తున్న విత్తనాల పంపిణీ మందకొడిగా సాగుతోంది. ఇతర మెట్ట పంటల సేద్యం సైతం నెమ్మదిగానే కొనసాగుతోంది.ఈ మారు ఖరీఫ్ ప్రారంభంలోనే రాష్ట్రాన్ని వర్షాభావం వెంటాడుతోంది. జూన్ మాసంలో ఎనిమిది జిల్లాల్లో సాధారణస్థాయి కంటే తక్కువ వర్షం నమోదైంది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, దక్షిణాంధ్రలో పల్నాడు, నెల్లూరు, రాయలసీమలో అనంతపురం, కర్నూలు,

నంద్యాల మినహా తతిమ్మా జిల్లాల్లో వర్షాభావం నెలకొంది. ఆదిలోనే వర్షాభావం ఎదురుకావడంతో ఆయా ప్రాంతాల్లో పంటల సేద్యం దాదాపుగానిలిచిపోయింది.

అల్లూరి, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, నంద్యాల సగటు లెక్కల ప్రకారం వర్షాభావానికి దగ్గరగా ఉన్నాయి. రాష్ట్రంలో సగటున సాధారణ వర్షం కురిసినట్లు కనిపిస్తోంది. మొత్తం 26 జిల్లాలుండగా ఎనిమిది జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. అత్యల్పంగా అన్నమయ్య జిల్లాలో 54.69 శాతం తక్కువ వర్షం పడింది. సాధారణం కంటే ఎక్కువ వర్షం తొమ్మిది జిల్లాల్లో కురిసింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఏలూరు జిల్లాలో 70.72 శాతం ఎక్కువ వర్షం నమోదైంది. మిగతా తొమ్మిది జిల్లాల్లో సాధారణ స్థాయిలో వానలు పడ్డాయి. ఈ ఏడాది అనంతపురంలో సాధారణం కంటే ఎక్కువ వర్షం పడింది. జూన్‌లో లో ఆ జిల్లాలో మామూలుగా 41.85 మిమీ వర్షం పడాల్సి ఉండగా 54.73 మిమీ పడింది.





# హక్కుల కోసం పోరాడే తల్లి పాత్రే..మైసా

ప్రస్తుతం ఇండస్ట్రీలో వరుస హిట్లతో దూసుకెళు_న్న స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న 'యానిమల్', 'పుష్ప 2', 'ఛావా' ఇలా బ్లాక్ బస్టర్ హిట్లతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇక ఆమె తాజాగా నటించబోతున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మైసా. ఈ ప్రాజెక్టు నుంచి రష్మిక ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో విపరీతమైన హైప్ క్రియేట్ అవుతుంది. ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా రక్తంతో ముఖం, చేతిలో ఆయుధం, ముక్కుపుడకతో ఆమె లుక్ చూసి అంతా షాక్ అయ్యారు. 'ధైర్యం ఆమె బలం..ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి..' అంటూ ఇచ్చిన హైప్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇక..'మైసా' అనే టైటిల్ అనౌన్స్ చేయగానే అందరిలోనూ ఓ ఆసక్తి నెలకొంది. అసలు మైసా అంటే ఏంటనే ప్రశ్నలు మొదలు అయ్యాయి. రష్మిక లుక్‌కు ఈ పేరుకు సంబంధం ఏంటి? అంటూ సోషల్ మీడియాలో పెద్ద చర్చే సాగింది. అయితే 'మైసా' అనే పదం వివిధ భాషల మూలాల నుంచి తీసుకున్నారు. స్వీడిష్, అరబిక్, జపనీస్, జార్జియన్ భాషల్లో 'మైసా' అనే పదానికి 'తల్లి' అని అర్థం. స్వేచ్ఛా భావాలతో, సహజ నాయకత్వంలో ముందుకు సాగిన ఓ సాహసవంతురాలి పాత్రకు ఇది సరైన టైటిల్ అని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో రష్మిక వారియర్ మదర్ కనిపించనున్నారు. గోండు తెగల పటిష్ఠమైన సామాజిక నేపథ్యం ఆధారంగా ఈ కథ సాగనుంది. ఈ తెగల హక్కుల కోసం పోరాడే ఓ తల్లిగా, నాయకురాలిగా రష్మిక పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని సమాచారం. ఆమె పాత్రలో ఉన్న తీవ్రత, ఎమోషన్‌ను ఫస్ట్ లుక్ స్పష్టంగా అర్థమవుతుంది.

# పులిని వేటాడే బెబ్బులి




పవన్ ఫాన్స్‌కు పండగే పండగ. హరిహర వీరమల్లు థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. దాదాపు మూడు నిమిషాల నిడివితో వచ్చిన ఈ ట్రైలర్ పవన్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పట్టేలా.. విజువల్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. మేకర్స్ ముందు నుంచి చెబుతున్నట్టుగా.. అద్భుతమైన విజువల్స్‌తో హరిహర వీరమల్లు ట్రైలర్ అదిరి పోయింది. మూడే మూడు డైలాగ్స్‌తో సినిమా కథను చెప్పేశారు. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం, ఈ దేశ శ్రమ బాద్‌షా పాదాల కింద నలిగిపోతున్న సమయం, ఒక వీరుడు కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం.. అంటూ మొఘలులను ఎదురించిన వీరుని కథే హరిహర వీరమల్లు కథ అని చెప్పేశారు. కోహినూర్ డైమండ్ అంటూ పవన్‌కి ఇచ్చిన ఎలివేషన్ పీక్స్ అనే చెప్పాలి. పవర్ స్టార్ చెప్పిన డైలాగ్స్ బాగున్నాయి. పులిని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ.. పవన్ చెప్పిన డైలాగ్ విజిల్స్ వేసేలా ఉంది. అలాగే.. మన దేశ ప్రధాని మోదీ పవన్ గురించి చెప్పిన 'యే పవన్ నహీ ఆంధీ హై' డైలాగ్‌ను ట్రైలర్‌లో హైలెట్ చేశారు. విలన్ బాబీ డియోల్ చేత.. ఆంధీ వచ్చేసింది అంటూ ఎలివేషన్ ఇచ్చారు. ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్‌ను పవర్ ఫుల్‌గా చూపించారు. ఇక పవన్ లుక్, యాక్షన్, విజువల్ పరంగా ట్రైలర్ అదరహో అనేలా ఉంది. కాకపోతే.. కొన్ని ఫ్రేమ్స్‌లో సీజీ వర్క్ పై ఇంకాస్త దృష్టి పెట్టాల్సింది. కానీ పీరియాడికల్ సెటప్ మాత్రం అదిరిపోయింది. నిర్మాత ఏఎం.రత్నం పెట్టిన బ్జడెట్ ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తోంది. హీరోయిన్ నిధి అగర్వాల్‌కు మంచి పాత్ర పడినట్టుగా ఉంది. ఆస్కార్ విన్నర్ ఎంఎం. కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. మొత్తంగా..

పవన్ ఫ్యాన్స్‌ను మెప్పించేలా ఉంది ఈ ట్రైలర్. ఇక్కడితో

సినిమా పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. వీరమల్లు విధ్వంసం ఎలా ఉంటుందో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు అభిమానులు. మరి హరిహర వీరమల్లు ఎలా ఉంటుందో తెలియాలంటే.. జులై 24 వరకు వెయిట్ చేయాల్సిందే.






# ధనుష్ అత్యుత్తమ నటుల్లో ఒకరు

## 'తేరే ఇష్క్ మే గురించి కృతి సనన్

కోలీవుడ్ హీరో ధనుష్ తన నటనతో ఇప్పటికే తమిళ ప్రేక్షకుల మనసులు గెలుచుకోగా.. అతని టాలెంట్ అక్కడే ఆగలేదు.. బాలీవుడ్, హాలీవుడ్ సినిమాల్లోనూ చక్కటి నటనతో తిరుగులేని మార్కెట్ సంపాదించు కున్నారు. ఇప్పుడు ఆయన నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'తేరే ఇష్క్ మే'. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా, 'రాంజనా', 'అత్రంగి రే' తర్వాత ధనుష్ ఆనంద్ కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది. తాజా అప్డేట్ ప్రకారం ఈ సినిమా షూటింగ్ పూర్తి అయిందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా కృతి సనన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్ షేర్ చేస్తూ ధనుష్‌పై ప్రశంసల జల్లు కురిపించింది. నేను ఇప్పటి వరకు కలిసి పనిచేసిన అత్యుత్తమ నటుల్లో ధనుష్ ఒకరు. అతనితో పని చేయడం సంతోషంగా ఉంది. ఈ జర్నీ ఎంతో స్పెషల్‌గా మిగిలిపోతుంది' అని పేర్కొంది. అలాగే, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ గురించి కూడా ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.. 'ఈ సినిమాకు

# రామాయణం ఎప్పటికీ ఆదరణీయ కావ్యం



బాలీవుడ్ రామాయణ గ్లింప్స్ విడుదల యుగాలు మారినా.. తరాలు మారినా.. విన్న ప్రతిసారీ భక్తిభావంతో ఓలలాడించే కావ్యం రామాయణం. ఇప్పుడీ కథను బాలీవుడ్ 'రామాయణ' సినిమాగా మన ముందుకు తెస్తోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి రావణుడిగా యశ్ నటించిన 'రామాయణ' గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేసింది. 'ముల్లోకాలను త్రిమూర్తులు పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు; విష్ణువు.. రక్షించే దేవుడు; శివుడు.. అంతం చేయగలిగే దేవుడు. కానీ, వారు సృష్టించిన మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురు తిరిగినప్పుడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5వేల సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలు ఆరాధించేది. ఇది ఒక అమరమైన ఇతిహాసగాథ.. రామాయణం మన వాస్తవం.. మన చరిత్ర' అంటూ గ్లింప్స్‌ను పంచుకుంది. ఇక ఇందులో లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ దేఓల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# విడుదలవుతున్న తమ్ముడు

తమ్ముడు ప్రమోషన్లకు దూరంగా నితిన్ రాబిన్‌హుడ్ తర్వాత నితిన్ నుండి వస్తోన్న మూవీ తమ్ముడు. వేణు శ్రీరామ్ దర్శకుడు. ఈ శుక్రవారం థియేటర్లలోకి రాబోతుంది. ఈ సినిమాతో నితిన్ బౌన్స్ బ్యాక్ అవుతాడని మేకర్స్ గట్టిగానే చెబుతున్నారు. కానీ నితిన్ మాత్రం సైలెంట్‌గా స్మైల్ ఇస్తున్నాడు. చెప్పాలంటే పెద్దగా ప్రమోషన్లలో పార్టిసిపేట్ చేయడం లేదు. మరి ప్రమోషన్ల సంగతేంటీ అంటే వాటిని మేకర్స్‌తో పాటు హీరోయిన్స్ భుజానకెత్తుకున్నారు . సినిమా ఎనౌన్స్ మెంట్ నుండి రిలీజ్ వరకు మేకర్లతో పాటు భుజాన వేసుకుని చేస్తున్నారు హీరోయిన్స్. హాయ్, బై చెప్పామా అని కాకుండా అవసరమైనప్పుడల్లా లయ, వర్ష బొల్లమ్మ, స్వసిక, సప్తమి గౌడలు తమ్ముడు టీమ్‌కి అండగా నిలుస్తున్నారు. దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి ప్రమోషన్లను చేస్తున్నారు. తమ్ముడు ఎనౌన్స్ మెంట్ నుండి ప్రీ రిలీజ్ ఈవెంట్స్ వరకు వరుస ఇంటర్వ్యూలు, ప్రచారాల్లో పాల్గొంటున్నారు. మరి ఈ ప్రమోషన్లు ఎంత వరకు వర్కౌట్ అయ్యాయి అంటే సినిమాపై గట్టి బజ్ నడిచేలా ఇంపాక్ట్ క్రియేట్ చేయగలిగాయి. తమ్ముడు అటు దర్శకుడికి, ఇటు హీరోకి చాలా కీలకం. అలాంటిది నితిన్ ప్రమోషన్స్ ఏ లెవల్లో చేయాలి.. కానీ కామ్‌గా ఉంటున్నాడు. దీనికి కారణం రాబిన్ హుడ్ డిజాస్టర్. హిట్ కాంబోలో తెరకెక్కిన రాబిన్ హుడ్‌పై ఎన్నో హోప్స్ పెట్టుకున్నాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,